
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
18వ వసంతంలోకి
ఆదివారం 1 సెప్టెంబర్ 2024 పేజీలు 10







## రూ. కోటి 35 లక్షల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



కాప్రా, మేజర్ న్యూస్. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు కోటి 35 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ పార్క్ లో ఓపెన్ జిమ్, పార్క్ అభివృద్ధి పనులు. వేంకటేశ్వర నగర్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణ పనులు, మంగాపురంలో సీసీ రోడ్లు బీ కె నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఓల్డ్ మీర్పేట్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టారు అనంతరం ఎమ్మెల్యే, ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. మిగతా 2లో

## గ్రేటర్‌లో అక్రమ కట్టడాలమీద-చెరువుల కబ్జామీద పంజా విసురుతున్న హైడ్రా...

### మూసీనదిలో పేరుకుపోయిన అక్రమ నిర్మాణాలు,కబ్జాలమీద హైడ్రా ఎప్పుడు స్పందిస్తుంది..!



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మూసీనదిని పూర్తిగా ప్రక్షాళన చేసి,మూసిని అందమైన నదిగా,సుందరమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి సర్కార్ ఇటీవలే బాహాటంగా ప్రకటించారు. ఇప్పటికే మూసినదిలో ఎఫ్.టి.ఎల్.,బఫర్ జోన్‌ల పరిధిలో ఏంతమేరకు కబ్జాలపాలు అయిందో హైదరాబాద్ జిల్లా రెవెన్యూ విభాగంలో విధులు నిర్వహించిన సంబంధిత మండల సర్వేయర్లు పూర్తిగా సర్వేలు నిర్వహించి,హెచ్.ఎం.డి.ఏ. అధికారుల చేతికి సర్వే రిపోర్టును అందజేసినట్లు తెలిసింది. ఇక మిగిలింది మూసీ నదిలో వెలసిన అక్రమ కట్టడాలు,కబ్జాలమీద హైడ్రా రంగ ప్రవేశం గురించి స్థానికంగా తీవ్ర చర్చా జరుగుతుంది. మిగతా 2లో

## ఎస్‌టిపి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి,మేజర్ న్యూస్ :డ్రైనేజీలలో మురికి నీళ్లు నిల్వ ఉండకుండా, చెరువుల్లో డ్రైనేజి నీళ్లు కలవకుండా నూతన ఆలోచనలతో ఎస్టిపి ప్లాంట్ ను మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శ్రీకారం చుట్టారని అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్లతో 9 చెరువులపై ఏర్పాటు చేసిన ఎస్.టి.పి. పనులను శంకుస్థాపనకు సిద్ధంగా ఉన్న ఫతేనగర్ ఎస్టిపి పనులను పరిశీలించారు. మిగతా 2లో





# గ్రేటర్‌లో అక్రమ కట్టడాలమీద-చెరువుల కబ్జామీద పంజా విసురుతున్న హైడ్రా...



**మొదటిపేజీ తరువాయి...** మూసినది ఎఫ్.టి.ఎల్.తోపాటు బఫర్ జోన్ పరిధిలో ఎన్నో అక్రమ కట్టడాలు,కబ్జాలతో దర్శనం ఇస్తుంది. ఇప్పటికే నగర శివారు ప్రాంతంలో హైడ్రా కమీషనర్ ఏ.వి. రంగనాథ్ ప్రముఖుల కట్టడాలను కూల్చివేస్తూ తీవ్ర హల్‌చల్ చేస్తున్న విషయం నగరవాసులకు తెలిసిందే. మూసినదిలో గత కొన్ని దశాబ్దాలుగా మూసి నదిలో అక్రమ నిర్మాణాలు,కబ్జాలు పేరుకుపోయిన విషయం అందరికి తెలిసిన విషయమే. అయితే మూసీనదిలో కబ్జాలను,అక్రమ కట్టడాలను ప్రోత్సహించింది ముమ్మాటికి నాటి,నేటి స్థానిక ప్రజా ప్రతినిధులు,కార్పొరేటర్ల అనుచరులే గాక ఇతర పార్టీల నేతలుకూడ ముందు వరుసలో ఉన్నట్లు స్థానికంగా తీవ్ర విమర్శలు వినవస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ,దేవాదాయ,వక్ఫ్ బోర్డు,సీలింగ్ స్థలాలను కబ్జా చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధుల అనుచరులే కీలక పాత్రను పోషిస్తున్నారంటూ స్థానిక ప్రజలే బాహాటంగా విమర్శిస్తున్నారు. అంతేందుకు ఫిల్మ్‌నగర్‌లో జి.హెచ్.ఎం.సి.లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికురాలు నారాయణమ్మ వేసుకున్న గుడిసెను నగరానికి చెందిన ఓ మాజీ మంత్రి అనుచరులు కావాలనే ఆమె గుడిసెను కూల్చివేస్తూ,ఆమెకు నిలువ నీడలేకుండా చేసి,గూండాయిజం చేయిస్తున్నారంటూ పారిశుధ్య కార్మికురాలు బాహాటంగా తన బాధను వెళ్ళబుచ్చారు. సంబంధిత అధికారులుసైతం,స్థానిక ప్రజా ప్రతినిధులనుంచి వచ్చే వత్తిడిలకు తలొగ్గి,స్థానిక ఏమ్మెల్యే చెప్పిందే వేదంగా వారిపట్ల మెతక వైఖరిని అవలంభిస్తున్నందువల్లనే,తనకు నిలువ నీడ లేకుండా చేస్తున్నారంటూ ఆమె తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన విషయం సోషల్ మీడియాలో వీడియో వైరల్ అయిన విషయం అందరికి తెలిసిందే. ప్రభుత్వ,దేవాదాయ,వక్ఫ్ బోర్డుకు చెందిన స్థలాలు కబ్జాకు గురికావడంలో స్థానిక ప్రజా ప్రతినిధుల హస్తం పుష్కలంగా ఉండడంవల్లనే,ఆ స్థలాలు కబ్జాలమయం అయ్యావని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కబ్జాదారులు మూసీనదినిసైతం వదలడంలేదు. మూసీనది పరివాహక ప్రాంతాల్లో అక్రమంగా నిరుపేదలతో గుడిసెలు వేయించి, వారివద్దనుంచి అందినకాడికి నెలవారిగా మామూళ్ళు దండుకుంటున్నట్లు గతంలో తీవ్ర విమర్శలు వినవచ్చాయి. అయినా మూసికి వరద ముప్పు వాటిల్లితే,ఆఘమేఘాలమీద స్థానిక రెవెన్యూ,పోలీసు,బల్దియా అధికారులు రంగంలోకి దిగి గుడిసెవాసులను ఖాళీ చేయించి,వారికి తాత్కలికంగా స్థానికంగానున్న కమ్యూనిటీహాల్‌లో తగిన శిబిరాన్ని ఏర్పాటు చేసి, అనంతరం చేతులు దులుపుకుంటున్నారు. అయినా సంబంధిత అధికారులు ఇలా ఏంత కాలం ఈవిధంగా పాట్లుపడతారు....మూసినదిలో గుడిసెలు వేసుకుని బ్రతుకు జీవనం కొనసాగిస్తున్న వారికి శాశ్వతంగా వాంబే కాలనీలోగాని, కొత్తగా కట్టిన డబుల్ బెడ్ రూమ్ కాంప్లెక్స్‌లోగాని డబుల్ బెడ్ రూమ్‌లను కేటాయించి,మూసినదిలో ఆక్రమణ లను పూర్తిగా తొలగించి, ఇనుప చువ్వలతో పటిష్టంగా ఫెన్సింగ్ వేస్తే,ఇతరులు మూసినదిలోకి ప్రవేశించేందుకు ఏలాంటి వీలుకలుగదు. సంబంధిత జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఆ దిశగా పటిష్టవంతంగా కఠిన చర్యలు తీసుకోకపోవడంవల్లనే, పరిస్థితి చెయ్యి దాటేవరకు పాకిందనే విమర్శలు స్థానికంగా గుప్పుమంటున్నాయి. అయితే ఇప్పటివరకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం కూల్చివేతలు చేపట్టి,కేవలం ప్రభుత్వ స్థలంకు సంబంధించిన బోర్డును ఏర్పాటు చేసి చేతులుదులుపుకుంటున్నారు. అయితే కబ్జాదారులుమాత్రం ఈ బోర్డులనుసైతం కూల్చివేసిన ఘటనలు పలు మండల పరిధిలో చోటుచేసుకున్నాయి. జంట నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న నాలాలు చాలా మేరకు కబ్జాకు గురిఅయిన విషయం అందరికి తెలిసిన విషయమే. మూసీనదిని పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు నడుంబిగించి, కాంగ్రెస్ ప్రభుత్వం,మూసీ నది సుందరీకరణకు హైడ్రా అధికారులను రంగంలోకి దింపి,కబ్జాలు,అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తారా....! లేకపోతే వెనుకడుగు వేస్తారా .... అనేది కొంతవరకు వేచిచూడవల్సిందే.!

# మహిళలు స్వశక్తితో ఎదగాలి : చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదుగుతూ, మరికొంత మందికి ఉపాధి కల్పించాలని చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ సూచించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ గండిమైసమ్మలోని పురపాలక కార్యాలయంలో దొమ్మర పోచంపల్లి మహిళా సమాఖ్య గ్రూప్ వారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వయం మహిళా ఉపాది పథకం భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను దుండిగల్ పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ముఖ్య అతిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రతీ విషయంలో ముందుఉండాలని అన్ని రంగాల్లో వారికి సమానమైన హక్కు ఉందన్నారు. మహిళలు స్వశక్తితో పైకి ఎదిగినప్పుడే సాధికారత సాధించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.వో.సునందా, ఆర్.పి లు శాంత రాణి, మల్లీశ్వరి, అరుణ, అశ్విని, నీరజ, రమాదేవి, నాగమణి, సుకన్య, రేణుక, బిల్ కలెక్టర్లు సుజాత, విజయలక్ష్మి, మాధవి, మున్సిపల్ సిబ్బంది రూపవతి, కవిత, హేమలత, పాల్గొన్నారు.





### కార్పొరేట్ హంగులతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణంకు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# ఆసుపత్రి చుట్టూ గ్రీనరి,ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుకు ఆదేశాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగరం నడిబొడ్డునగల గోషామహల్ పోలీస్ స్టేడియంలో నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం కార్పొరేట్‌కి ధీటుగా తెలంగాణకే ఒక రోల్ మోడల్‌గా అన్ని హంగులతోప్రభుత్వం చేపట్టనున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నగరంలోని గోషామహల్ పోలీస్ స్టేడియంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పలు భవనాలు, ప్రాంతాలు,రోడ్లు,నాలాను,స్టేడియం ప్రాంతాన్ని మోటర్ సైకిల్‌పై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణంకోసం స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. గోషామహల్ పోలీస్ అకాడమీ స్టేడియంలోగల 31 ఏకరాల 39 గుంటల స్థలంతోపాటు గూగుల్ మ్యాప్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున చేపట్టనున్న ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాన్ని అన్ని సదుపాయాలతో కార్పొరేట్‌కు ధీటుగా వంద సంవత్సరాలకు ఉపయోగపడేలా హైదరాబాద్‌కే కాకుండా యావత్ తెలంగాణ జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా నిర్మాణం జరుగుతుందన్నారు. ఇక్కడ ఉన్న పోలీస్ అకాడమీ,అనుబంధ శాఖలను బహదూర్‌పురా పేట్ల బుర్జ్‌లోని పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ కేంద్రంలో మార్చడం జరుగుతుందని,అక్కడ కూడా పోలీస్ శాఖకు అన్ని హంగులతో ట్రైనింగ్ కేంద్రంతోపాటు పలు అనుబంధ కార్యాలయాలకు భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా బైక్‌మీద కూర్చొని,స్టేడియం పరిసరాల్లోనున్న అప్రోచ్ రోడ్లు,నాలాలు, స్టేడియం, చుట్టు పలు ప్రాంతాలను పూర్తిగా పరిశీలించారు. హైదరాబాద్ ప్రాంత వాసులకే కాకుండా రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి వచ్చే వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆసుపత్రికి చేరుకునేలా కనెక్టివిటీ రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చూడడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ ఆర్డీవో జ్యోతి,పోలీస్ ఏ.సి.పి. ఉదయ్ కృష్ణ,బల్దియా గోషామహల్ సర్కిల్ డి.ఎం.సి. శిశిరేఖ, నాంపల్లి మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్,టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. సయ్యద్ సయిదుద్దీన్,సర్వేయర్ శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. కోటి 35 లక్షల
## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**మొదటిపేజీ తరువాయి...** కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి,, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, ఉల్లెమ్ బాలరాజు, కాళిదాస్, సత్యనారాయణ, కృష్ణారావు, ప్రసాద్, అశోక్ రెడ్డి, రాకేష్, రాజు, వేణు, శీను, హరినాథ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రామకృష్ణ, దండెం నరేందర్, ఆయా కాలనీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్‌టిపి నిర్మాణ పనులను
# త్వరితగతిన పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ డ్రైనేజీ నీళ్లు నేరుగా చెరువుల్లోకి ప్రవహించడం వల్ల చెరువులోనే నీరు కలుషితమై గుర్రపు డెక్క మొలవడం తద్వారా దోమల బెడదతో సీజనల్ వ్యాధులు రావడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టడానికి మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సరికొత్త ఆలోచనలతో ఎస్.టి.పి వ్యవస్థకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని 325 కోట్ల రూపాయలతో 9 చెరువులపై ఎస్.టి.పి వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఫతేనగర్ ఎస్.టి.పి దాదాపు పనులు పూర్తిచేసుకుని శంకుస్థాపనకు సిద్ధంగా ఉందన్నారు. నిర్మాణ పనులను చూస్తుంటే కాళేశ్వరం తరహాలో పారిశుద్ధ్య నీరు నేరుగా ఎస్.టి.పి లోకి రావడం ఆ నీరుని శుద్ధిచేసి చెరువులోకి స్వచ్ఛమైన నీరును వ్యవస్థ చాలా గొప్పగా నిర్మాణ పనులు చేపట్టారని కొనియాడారు. మరికొన్ని చెరువుల జరిగే పనుల్లో జాప్యం జరగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు కోరారు. ఫతేనగర్ ఎస్.టి.పి. ప్రారంభోత్సవానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గున్నారు.

# వి టీమ్ అధ్వర్యంలో వినాయక ఉత్సవాలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : వి టీమ్ శ్రీ వివేకానంద నగర్ శ్రీ వరసిద్ది వినాయక సేవా సమితీ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా అంకురార్పణ జరిగింది. శనివారం ఉదయం 8 గంటలకు వినాయక మండపం ప్రతిష్టాపనకు కర్రపూజ నిర్వహించారు. పూజారి మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు.. చేసి కొబ్బరికాయ కొట్టి మండప నిర్మాణానికి శ్రీకారం చుట్టారు వి టీమ్ శ్రీ వివేకానంద నగర్ సభ్యులు, కాలనీ వాసులు. ఈ వేడుకలో వి టీమ్ ప్రెసిడెంట్ మస్తాన్ రెడ్డి దేవరింటి, సీనియర్ నేతలు రవి ముదిరాజ్, ఆది నారాయణ, సతీష్ రెడ్డి, సత్యనారాయణ, జయరాం, గణపతి , భాను ప్రకాష్, పవన్, సురేష్, ఆకాశ్, సాయి, దీపక్, లోకేష్ పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పనకు కృషి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పనకు పెద్ద పీట చేస్తూనే.. వారి సంక్షేమ అభివృద్ధికి ఎల్లప్పుడూ శాయి శక్తుల కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాలలో తరచూ డ్రైనేజ్ ఓవర్ ఫ్లోతో దుర్వాసన, దోమల వృద్ధితో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని సమస్యలకు గల కారణాలు తెలుసుకొని శాశ్వత పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి : కుషాయిగూడ ఏసీపీ టి మహేష్

### డీజేలకు అనుమతి లేదు







జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః సంప్రదాయబద్దంగా జరుపుకునే గణేష్ ఉత్సవాలను శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కుషాయిగూడ ఏసీపీ టి మహేష్ పిలుపునిచ్చారు. ఈనెల 7 వతారికు నుంచి జరగనున్న గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని జవహర్ నగర్ ఎస్‌హెచ్ఓ గాజుల నాగరాజు అధ్యక్షతన శనివారం ఉదయం జమ్మిగడ్డలోని మద్దూరి స్వరూప్‌రెడ్డి గార్డెన్‌లో గణేష్ ఉత్సవ కమిటి నిర్వహకులు, ప్రజలకు అవగహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కుషాయిగూడ ఏసీపీ టి మహేష్ హజరైనారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...గణనాథుల ప్రతిష్టాపన కోసం ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. రోడ్‌ను పూర్తిగా ముసివేయకుండా ద్వీచక్రవాహనాలు వెళ్ళేలా మండపాలు ఎర్పాటు చేసుకోవాలని సూచించారు. గణపతులను ప్రతిష్టించిన తర్వాత నిర్వహకులు కచ్చితంగా రాత్రి వేళల్లోమండ పాల్లో ఉండాలని తెలిపారు. లడ్డులు దొంగతనాలు జరగకుండా సీసీ కెమరాలు ఎర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గణపతులను తీసుకొచ్చె టప్పుడు, శోభయాత్ర సమయాలల్లో వాహనాల చుట్టు పిల్లలు, మహిళలు దూరంగా ఉండేలా చుసుకోవాలని తెలియజేశారు. ఉత్సవాల కోసం ఎవరి నుంచి బలవంతంగా చందాలను వసూలు చేయరాదన్నారు. కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలని, ఉద్దేశపూర్వకంగా ఎవరైనా సామాజిక మాధ్యమాల్లో పోస్టులుపెడితే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని, అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించవద్దని తెలిపారు. వినాయక ఉత్సవాల్లో డీజేలను ఎర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక నిమజ్జనత్సవాల్లో మధ్యం సేవించ కుండా సాంప్రదాయ దుస్తులు దరించి కోళాటం ఆడుతూ, బ్యాండ్ మేళాలతో శోభయాత్ర నిర్వహించాలన్నారు. విగ్రహన్ని ప్రతిష్టించిన రోజు నుంచి నిమజ్జనం వరకు మండప నిర్వహకులు, కమిటి సభ్యులు బాధ్యతతో వ్యవహరించాలని, ప్రశాంతంగా ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో దమ్మాయిగు చైర్మన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్‌గౌడ్, కమిషనర్ నాగరాణి, మేనేజర్ నాగేష్, డిటేక్టీవ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్‌గౌడ్, ఎస్సైలు ఇద్రిస్ ఆలీ, రాము, వేణుమాధవ్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ కోకన్వీనర్ చల్ల ప్రభాకర్, కాప్రా కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి, కాంగ్రెస్ జవహర్‌నగర్ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్, నాయకులు బింగి సతీష్‌గౌడ్, రాజు, సమ్మిరెడ్డి, పాషామియా, మణేమ్మ, వివిధ పార్టీల నాయకులు, మండప నిర్వహకులు, గణేష్ ఉత్సవ సమితి కమిటి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## 4న ఎమ్మెల్సీ కోదండరాంకు ఆత్మీయ పౌర సన్మానం..




ముషీరాబాద్ మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఇటీవల నూతనంగా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాముకు ఆత్మీయ పౌర సన్మానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ బదురుద్దీన్ తెలిపారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అధ్యక్షతన టి జే ఎస్ కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆత్మీయ పౌర సన్మాన సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బద్రుద్దీన్ మాట్లాడుతూ కోదండ రాముకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల తెలంగాణ ప్రజానీకం సంతోషంగా ఉన్నారని తెలిపారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జును మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం, ప్రజల పక్షాన గొంతెతడానికి కోదండరామ్ గారికి మరో అవకాశం దొరికిందని అన్నారు. మీడియా ఇంచార్జ్ బైరి రమేష్ మాట్లాడుతూ మిలియన్ మార్చ్ స్పూర్తిగా ట్యాంక్ బండ్ కట్ట మైసమ్మ దగ్గరనుంచి కోదండ రాముకు పౌరు సమాజం ఘనంగా స్వాగతం పలకనున్నారని వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నామైన బతుకమ్మ ,బోనాలు, పోతురాజులు, కోలాటం, గిరిజన ఆదివాసి సాంప్రదాయాలతో కోదండ రాముకు ఘన స్వాగతం పలకనున్నమని వెల్లడించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్, రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, కొత్త రవి, హనుమంత్ రెడ్డి పుష్కలత, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ నగర నాయకులు రవికాంత్, మానేపల్లి లక్ష్మణ్ , మెరుగు శ్రీనివాస్ యాదవ్,ఎస్ సురేష్ జైపాల్ రెడ్డి, కాకునూరి సుధాకర్, హనుమంతు గౌడ్, ఎల్లయ్య, వీరన్న, సుధాకర్, ఆఫ్జల్, భూషణ్, శ్రవణ్ కుమార్, కే రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నుల ఆస్తులను జాతీయం చేయాలి

**- కేంద్ర ప్రభుత్వం యువజనుల పట్ల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తుంది - ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, తిరుమలై రామన్**




హైదరాబాద్,మేజర్ న్యూస్:దేశంలోని వనరులను యధేచ్చగా దోచుకుంటున్న సంపన్నులు ముకేష్ అంబానీ, ఆదానీ ఇతర బడా వ్యాపారస్తుల ఆస్తులను జాతీయం చేయాలని, కేంద్ర ప్రభుత్వం యువజనుల పట్ల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లో ,తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశం హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో వలి ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్ మాట్లాడుతూ, కార్పొరేట్ సంపన్నులు దేశాన్ని అన్ని రకాలుగా దోచుకుని తమ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకుంటు న్నారని, కానీ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో మాత్రం వారి పాత్ర శూన్యం అని ఆరోపించారు. ఆర్థిక స్థిరత్వం అంటే దేశ అభివృద్ధని, కార్పొరేట్ శక్తుల నినాదం మాత్రం తమ వ్యాపార సామ్రాజ్యాల ఎదుగుదలే ప్రధాన ధ్యేయమని వారు ఉద్ఘాటించారు. కార్పొరేట్ శక్తుల విధానాల కారణంగా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి బహుళజాతి కంపెనీలకు రెడ్ కార్పెట్ వేసిన పాలకుల తీరు సిగ్గుచేటని, దీని మూలంగానే భారతదేశ యువతకు ఉపాధి అవకాశాలు దక్కడం లేదని వారు వాపోయారు. దేశంలో రోజురోజుకూ నిరుద్యోగం పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తంచేశారు. 2019లో కార్పొరేట్ పన్ను 30 నుండి 22 శాతానికి తగ్గించారు. సంపద పన్ను తగ్గింపు వల్ల 950 కోట్ల రూపాయలు, కార్పొరేట్ పన్ను తగ్గింపుతో లక్ష కోట్ల రూపాయల రెవిన్యూ లోటు 2022లో కలిగిందన్నారు. మొదటసారిగా కార్పొరేట్ పన్ను చెల్లింపులు ఆదాయం పన్ను కంటే తగ్గిపోయాయని, దీని ఫలితంగా పారిశ్రామిక వేత్తలు, అత్యంత ధనికుల లాభాలు గత మూడు సంవత్సరాల్లో 57 శాతం పెరిగినవని ఉద్ఘాటించారు. దేశంలో ధనికులు రోజుకు రూ.2,200 కోట్లు వెనకేసుకుంటున్నారని వారు తెలిపారు. కానీ, సామాన్యుడి రోజూ వారి జీవన ఆర్థికం మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ, పాలకులు యువజన రంగాన్ని, చోదక శక్తిని నిర్వీర్యం చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. చదువుకు తగ్గ ఉద్యోగ అవకాశాలు లేక యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పాలకులు యువజన రంగానికి పెద్దపీట వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం భగత్ సింగ్ జీవిత చరిత్రను, సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని,లేకుంటే బీజేపీ దాని అనుబంధ సంఘాలు చరిత్రను వక్రీకరించి అబద్దాలను ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. నేటి తరానికి చరిత్ర విషయాలను తెలియపరచాల్సిన బాధ్యత పాలకులది అన్నారు .ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ లింగం రవి, బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, నానబాల రామకృష్ణ, శ్రీమాన్,యుగంధర్, కౌన్సిల్ సభ్యులు మొగిలి లక్ష్మణ్, షేక్ మహమూద్, మానస్ కుమార్, సూర్య, రాజ్ కుమార్, ఉపేందర్,చిలకరాజ్ శ్రీను, మాజీద్ అలీ ఖాన్, శేఖర్, అంజి, రాజేష్ లతో పాటు 30మంది పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి భూమి పూజ



ముషీరాబద్ మేజర్ న్యూస్ :డాక్టర్ గొల్తి మల్లికార్జున రావు 2014 లో స్థాపించిన విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ (వి.కె.ఎఫ్.ఎస్.టి) వీకే ప్రకృతి వనం (వృద్ధాశ్రమం) ప్రాజెక్టు కు భూమి పూజ జరిగింది. వి.కె.ఎఫ్.ఎస్.టి కి రంగారెడ్డి జిల్లా చౌదరిగుడ మండలం రావిర్యాల గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో అర్ద ఎకరం దానం చేసిన భూదాత ఎన్ఆర్ఐ గురజాపు వరప్రసాద్ చేతులమీదుగా భూమి పూజ జరిగింది. కార్యక్రమంలో విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షులు చింతాడ నరేంద్ర కుమార్, వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు, కార్యదర్శి డాక్టర్ బంగారు శ్రీనివాస్, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు పెంటా శ్రీనివాస ఆచార్య, చైతన్య స్రవంతి ట్రస్ట్ అధ్యక్షులు కడారు వీర బ్రహ్మం, శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి అధ్యక్షులు వంగల శాంతి కృష్ణ గారు టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రవణ్, తెలంగాణ ఉద్యోగుల సంఘం గౌరవ నాయకులు టి. పద్మాచారి, ప్రొఫెసర్ మల్లంపల్లి మల్లికార్జున రావు, చలనచిత్ర దర్శకురాలు మంజుల సురోజు పాల్గొన్నారు. వృద్ధాశ్రమ నిర్మాణానికి పెంటా శ్రీనివాసచారి గారు లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ప్రకృతి వనం నిర్మాణానికి అవసరమైన మొక్కలను తాను సరఫరా చేస్తానని కడారు వీర బ్రహ్మంగారు ప్రకటించారు. తమ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సేవా సంస్థలకు ధన్యవాదాలు తెలుపుతూ, ప్రకృతి వనం నిర్మాణానికి అన్ని విధాల తమ సహాయ సహకారాలు అందిస్తామని గ్రామ పెద్దలు తెలియ జేశారు. డాక్టర్ మల్లికార్జున రావు చిరకాల వాంఛ సాఫల్యానికై అర్ధ ఎకరం భూమిని వి కె ఎఫ్ ఎస్ టి కు విరాళంగా ఇచ్చి, వారి కల సాకారం అయ్యే రీతిన ఈరోజు భూమి పూజ జరుగుతున్న సంద ర్భం గా వరప్రసాద్ గురజాపు ఉదార స్వభావాన్ని పలువురు వక్తలు కొని యాడారు.

## ఉద్యోగుల జే.ఏ.సీ. ప్రతినిధుల భేటీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): రాష్ట్రంలో ఏకీకృత పెన్షన్ విధానాన్ని అనుమతించొద్దు అని.. 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలిఉద్యోగుల జే.ఏ.సీ. విజ్ఞప్తితో సెప్టెంబర్ 1 న గన్ పార్క్ వద్ద చేపట్టే నిరశన కార్యక్రమానికి విజవంతం చేయాలని జలమండలి టీజీవోస్ మరియు టీఎన్జీవోస్ శాఖ నాయకులూ, ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ కార్యక్రంలో టీజీవో హైదరాబాద్ జిల్లా సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మరియు ఇతర యూనియన్ నాయకులు ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

## పదవీ విరమణ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ సంచాలకులు పౌర గ్రంథాలయ శాఖ ఎ వి యన్ రాజు కు పదవీ విరమణ శుభా కాంక్షలు తెలిపారు లైబ్రరీ ఉద్యోగులుశాగాంటి అయోధ్య, సుకేష్ కుమార్ , తోట సత్యనారాయణ వరప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

## పుస్తకావిష్కరణ...



ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : పద్మా .డీ. రచించిన 1.మనసు చెప్పిన ముచ్చట్లు 2.సాహచర్య బంధం – పుస్తకాల ఆవిష్కరణ సభ రవీంద్రభారతి లో జరిగింది. ఈ కార్య క్రమం లో డాక్టర్ ప్రభాకర్ జైనీ బీమామిడన్న సుబ్బారావు బీ మామిడి హరి కృష్ణ బీ పీ.విజయ లక్ష్మి బీ జొన్నలగడ్డ కనక దుర్గ పాల్గొన్నారు.

## పారదర్శకంగా డిజిటల్ లావాదేవీలు జరగాలి : జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ మండిలో డిజిటల్ లావాదేవీలు పెంచాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఈ. వెంకటాచారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కమీషన్ ఏజంట్లు,బ్యాంకు అధికారులతో డిజిటల్ లావాదేవీలపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌కి పోటీగా గుడిమల్కాపూర్ మార్కెట్‌ను తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రత్యేక దృషిని కేంద్రీకరించాలన్నారు. మార్కెట్‌లో కమీషన్ ఏజంట్లకు క్యూ ఆర్ కోడ్‌ను తప్పక అందించాలని,మొబైల్ ఏ.టి.ఎం.లు అందుబాటులో ఉంచాలని బ్యాంకు అధికారులను సూచించారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖద్వారా హైదరాబాద్ గుడిమల్కాపూర్ మండిలో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సాహించే పనిని నాబార్డ్‌కు అప్పగించిందని ఆయన తెలిపారు. మార్కెట్‌లో ఇప్పటివరకు 164 మండి ఏజంట్లకు క్యూ ఆర్ కోడ్ కల్పించామని బ్యాంకు అధికారులు తెలిపారు. వ్యాపారాభివృద్ధిని పెంచుటలో అందుబాటులోగల సిబ్బందిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం.సుబ్రమణ్యం,మార్కెట్ కమిటీ సెక్రెటరి శ్రీనివాస్,నాబార్డ్ డి.డి. ఎం. హర్ష రఘురామ్‌తోపాటు వివిధ బ్యాంకు అధికారులు,కమీషన్ ఏజంట్లు తదితరులు పాల్గొన్నారు.

## డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె. అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని, జీవితంలో రాణిం చాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, క్రీడలు, మానసిక ఉల్లా సానికి,శారీరక ధఢత్వానికి దోహద పడడమేగాకుండా భవిష్యత్తులో అవి ఏంతో దోహదపడతాయని జిల్లా అదనపు కలెక్టర్ ఈ. వెంకటాచారి అన్నారు. జాతీయ క్రీడల దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారంం తెలంగాణ స్పోర్ట్స్ ఆథారిటీ జాతీయ క్రీడల దినోత్సవం రోజున నిర్వహించిన క్రీడా పోటీల్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి విద్యార్థులు స్విమ్మింగ్,అథ్లెటిక్స్,ఫెన్సింగ్ క్రీడల్లో 62 మంది విద్యార్థులు పాల్గొని,11 విద్యార్థులు బంగారు పతకాలు,15 మంది విద్యార్థులు రజక పతకాలు,24 మంది కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శారీరక వ్యాయామం,మానసిక ఉల్లాసం కల్పించడంతోపాటు భవిష్యత్తులో విద్యా సంస్థల్లో సీట్ల రిజర్వేషన్,ఉద్యోగ సమయంలో అవి ఎంతోగానో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులకు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కోటాజీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. అముక్త మాల్యద, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నీలిమ,కోచ్‌లు భూపాల్,శివానంద్,సిబ్బంది ఆజీమ్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం

**●గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో 6వ తేదీన ఇకో ఫ్రెండ్లీ గణేష్ ఉచిత పంపిణీ ●కరపత్రాలను ఆవిష్కరించిన పోలీస్, జిహెచ్ఎమ్‌సి అధికారులు, కార్పోరేటర్లు ●సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత సేవలు హర్షణీయమన్న వక్తలు**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమట్టి గణపతి ప్రకృతి హితమే పండుగల పరమార్ధం. పర్యావరణానికి హాని కలిగించే చర్యలను ప్రతి మతం వ్యతిరేకిస్తుంది. ఇక భారతీయ సంస్కృతిలో ప్రకృతి ఆరాధనకే అధిక ప్రదాన్యత ఉంది. పండుల వెనుక ఉన్న లక్ష్యంకూడా అదే. వినాయక ఉత్సవాలకు దేశం యావత్తు సిద్ధమవుతున్న వేళ సామాజిక సేవకులు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఇకో ఫ్రెండ్లీ గణేష్ ఉచిత పంపిణీ కార్యక్రమానికి సిద్ధమయింది. దీనితో పాటు పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటు అవగాహన కార్యక్రమాలకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా శనివారం వనస్థలిపురం పోలీస్ డిపార్ట్‌మెంట్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ నిర్వహణ సమితి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్య, సిఐ అశోక్‌రెడ్డి, వనస్థలిపురం, మన్సూరాబాద్ కార్పోరేటర్లు ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, ట్రాఫిక్ పోలీస్, ఎలక్ట్రికల్, ఫైర్ డిపార్ట్‌మెంట్, వినాయక మండప నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్యావరణ హితం కోసం మట్టి గణపతులను పూజిద్దాం అంటు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలతో పాటు ఈనెల 6వ తేదీ వనస్థలిపురం సచివాలయనగర్ 8 వి రోడ్డులోని పూజా స్టోర్ వద్ద సాయంత్రం 4.30 గంటల నుండి 6.30 గంటల వరకు ఇకో ఫ్రెండ్లీ గణేష్ ఉచిత పంపిణీ కార్యక్రమానికి సంబందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ పర్యావరణ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందులో భాగంగా



సమాజ హితం కోరుతు యువత సామాజిక సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. సామాజిక సేవకులు, తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ తమ మిత్ర బృందం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి సహకారంతో గత 18 సంవత్సరాలుగా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులనే పూజిద్దాం అనే సంకల్పంతో అవగాహన కార్యక్రమాలతో పాటు సెప్టెంబర్ 6వ సాయంత్రం 4.30 గంటల నుండి 6.30 గంటల సచివాలయనగర్ 8 వి రోడ్డు పవన్ పూజ స్టోర్ వద్ద ఇకో ఫ్రెండ్లీ గణేష్ ఉచిత పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇకో ఫ్రెండ్లీ గణేష్‌ల కోసం కార్పెంటర్ శ్రీనివాస్ 9959969813 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల రవికుమార్, భుజంగరెడ్డి, నూతి శ్రీనివాస్, విజయ్, రాంబాబు, మహేష్, కాలనీ పెద్దలు, మండపాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10న జరిగే విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయండి

**ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ నేతల పిలుపు**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు నెలలు పూర్తయిన విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉండిపోయాయని ఎస్ఎఫ్ఐ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏం మమత, డి కిరణ్, కే అశోక్ రెడ్డి, కమిటీ సభ్యులు ఏ లెనిన్, జె రమేష్ లతో కలిసి వారు మాట్లాడారు. ప్రభుత్వ హాస్టల్స్, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ సెప్టెంబర్ 10న ఇందిరా పార్కు వద్ద విద్యార్థి మహా గర్జనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ మహాగర్జనకు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు ఇందిరాపార్క్ కు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహా గర్జన పోస్టర్ను ఆవిష్కరించారు.

## విష్ డెంట్ డెంటల్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విష్ డెంట్ డెంటల్ క్లినిక్ ను శనివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ ఆసుపత్రులు సేవాదృక్పథంతో మంచి చికిత్సను అందించినప్పుడు సమాజంలో మంచి పేరును గడిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, శివారెడ్డి, దశరథ్, డాక్టర్ విష్ణుప్రియ చెరుకూరి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎన్నిక్కైన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సందర్భంగా శనివారం ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు నాగిల్ల బాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

కాప్రా, మేజర్ న్యూస్.. నందమూరి హరిక్రిష్ణ కూతురు, తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజి ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని జన్మ దినం సందర్భంగా శనివారం టిడిపి సీనియర్ నాయకులు నీరుకొండ సతీష్ బాబు పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# కళా ప్రపంచంలో ధీర ..రాగరాగిణి!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాగరాగిణి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సినీగీత కదంబం కార్యక్రమం త్యాగరాయగానసభలో వీనుల విందుగా సాగింది.వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎంవీ రమణకుమారి, ఎం.ఆర్.శశిరేఖ, మల్లాది ఉష, ఎంవీ సుబ్రహ్మణ్యం, జి.దినకర్‌రావు,పి.కమలాకర్‌రావు,సుబ్బిరెడ్డి, ప్రభుకుమార్, రామ్మూర్తి-సినీగీతాలను ఆలపించారు. సంస్థ అధ్యక్షురాలు ఎంవీరమణకుమారి ,ప్రధానకార్యదర్శి ఎంవీ సుబ్బలక్ష్మి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. కళాబ్రహ్మ,శిరోమణి డా.వంశీరామరాజు(వంశీసంస్థల వ్యవస్థాపకులు )ముఖ్యఅతిథిగా హాజరై గాయనీ గాయకులను అభినందించారు.కళాప్రపంచంలో ధీర ..రాగరాగిణి అని ఆయన అన్నారు.

# బీజెపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి : కార్పొరేటర్ సునీత యాదవ్





మౌలాలి, మేజర్ న్యూస్: బీజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. బిజెపి కేంద్ర, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శనివారం మౌలాలి 138 డివిజన్ లో బిజెపి సభ్యత్వ నమోదుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..నేడు బీజేపీ పార్టీ ఇంత పటిష్టంగా,తిరుగులేని శక్తిగా ఉందంటే దానికి కారణం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం, ఆయన చరిష్మానే అన్నారు. బీజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా పిలుపు మేరకు బూత్ స్థాయిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతుం దని తెలిపారు. సెప్టెంబర్ 2న ప్రధాని మోడీ లాంఛనంగా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆమె వెల్లడించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు అందరికీ తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. మౌలాలి డివిజన్ లో పెద్దఎత్తున సభ్యత్వ నమోదు చేయాలని కార్పొరేటర్ , పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదుతో పాటుగా డివిజన్ లోని సమస్యలను కూడా తెలుసుకొని తన దృష్టికి తీసుకుని రావాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసం శెట్టి శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ సభ్యులు, పెద్దలు వాసు దేవరావులు సభ్యత్వ నమోదు గురించి వివరించారు. పార్టీ ఆవిర్భావం నుంచి సభ్యత్వ నమోదు ఏ విధంగా జరిగేది, ఎలా చేసేవారో కార్యకర్తలకు వివరించారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్,డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు గున్నాల లక్ష్మణ్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగం లింగా రావు, ఓబీసీ మోర్చా మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ జై శ్రీరాంకిరణ్, సీనియర్ నాయకులు పూలపల్లి జగదీష్ యాదవ్, ఒగ్గు మురళీ, డివిజన్ కార్యదర్శి వెంకటేష్ నేత, శివ గౌడ్, కిరణ్ యాదవ్, మోర్చాల నాయకులు రాధా బాయి, అనిల్, సుజాత, అలివేలు, సత్యనారా యణ, ప్రసాద్ చౌదరి, కాంతారావు, సహదేవ్, మారుతి, మహేష్, సతీష్, అఖిల్, భరద్వాజ్, పూర్ణచంద్రరావు, రామ్ లక్ష్మణ్, గణేష్, నట రాజ్, రమణ, మహేష్, జాంగిర్, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో మమేకమవ్వండి..

**వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కండి కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బిజెపి చంపపేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కర్మన్ ఘాట్ లోని నివాసం లో భారతీయ జనతా పార్టీ చంపాపేట్ డివిజన్ బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం "2024 కార్యాశాల" సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి లు హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...సెప్టెంబర్ 2, 2024 నుండి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్క బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా అత్యధిక సభ్యత్వ నమోదు చేయవలసిందిగా కోరారు. మోదీ నాయకత్వంలో, వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం అన్ని రంగాల్లో సమూల మార్పులతో ప్రగతిపథంలో ముందుకు సాగుతోంది. దేశ అభివృద్ధికి మీ వంతు కృషిని అందించేందుకు, బిజెపిలో సభ్యత్వం పొందండి, దేశ ప్రగతిలో భాగస్వామ్యం అవ్వండనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చంపపేట్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాలలపై మందకృష్ణ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొడతాం

- **సెప్టెంబర్ 11న చలో జంతర్ మంతర్ కు పిలుపు**
- **ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నేతల వెల్లడి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దళితుల వర్గీకరణ పై మందకృష్ణ మాదిగ, మాలలపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్టు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నేతలు వెల్లడించారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కోకన్వీనర్ బత్తుల రాంప్రసాద్, గుడిమల్లె వినోద్ కుమార్, జంగా శ్రీనివాస్, సత్య నారాయణ, పిల్లి సుధాకర్, ఆవుల సుధీర్, బాలానందం లు మాట్లాడారు.. రాజ్యాంగ వ్యతిరేక తీర్పును మందకృష్ణ మాదిగ తమ విజయం గా చెప్పుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దీనిపై సెప్టెంబర్ 4న తెలంగాణలో 33 జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలను, 11న న్యూఢిల్లీలో చలో జంతర్ మంతర్, 19న నిరసన ర్యాలీలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మాలలలో ఒక కుటుంబాన్ని బూచిగా చూపిస్తూ మాదిగలకు అన్యాయం జరుగుతున్నట్లు ప్రచారం చేయడం తగదని మాదిగలను హెచ్చరించారు. నాటి సదా లక్ష్మీ మొదలుకొని కడియం శ్రీహరి, మంద జగన్నాథం ,మోత్కుపల్లి నరసింహులు, నంది ఎల్లయ్య నేటి ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ వంటి నేతలు మాదిగ వర్గానికి చెందిన వారు కాదా అని ప్రశ్నించారు. దళిత బందులో, ప్రభుత్వ పథకాలలో 80 శాతం మంది లబ్ధిదారులు మాదిగలేనని చెప్పారు. గతంలో వర్గీకరణ పై 9 మంది జడ్జీల తీర్పును కాదని, ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జు ల తీర్పును తాము అంగీకరించమని తెలిపారు. రాజ్యాంగ వ్యతిరేక ఈ తీర్పును దళిత మేధావులు సైతం వ్యతిరేకిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ వర్గీకరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిటీని వేస్తే దామోదర్ రాజనర్సింహ చైర్మన్ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. దీనికి మాదిగ ,మాల కులాల నేతలను కాకుండా రిటైర్డ్ జడ్జిలను, తటస్థ సీనియర్ నాయకులను బాధ్యులుగా ప్రకటించాలని స్పష్టం చేశారు.

# కాలనీలలో పరిస్థితిని సమీక్షించిన కార్పొరేటర్,జిహెచ్ఎంసి అధికారులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : భారీ వర్షాల దృష్ట్యా హస్తినా పురం డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు .లోతట్టు ప్రాంతాలైన ఏపీ ఎస్ సి బి కాలనీ ,ద్వారక తిరుమల కాలనీ ,రెడ్డి కాలనీ, సాగర్ ఎంక్లేవ్ కాలనీ పోచమ్మ గడ్డ కాలనీలలో జిహెచ్ఎంసి ఏఈ మల్లికార్జున్ వాటర్ వర్క్స్ మేనేజర్ సురేష్, మాన్సూన్ టీం తో కలిసి ఆయా కాలనీలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు వర్షం వచ్చిన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అవసరం ఉన్నచో అధికారులకు కానీ తమకు గానీ ఫోన్ చేస్తే అక్కడికి వచ్చి వెంటనే సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలని ఈ సందర్భంగా ఆయా కాలనీల వాసులకు సూచించారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో భారీ వర్షాలు వచ్చినా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ బిక్కు నాయక్, సత్యనారాయణ ,శ్రీకాంత్ రెడ్డి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకులాల్లోని విద్యార్థుల పై భౌతిక మానసిక, సమాజిక దాడి చేస్తున్న ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలి. మహానాడు



హైదరాబాద్/మేజర్ న్యూస్: ప్రభుత్వ గురుకులాల్లో అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా రాష్ట్రం లోని ఎస్సీ, ఎస్టీ, బిసి. గురుకులా ల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యా ర్థుల పట్ల, అక్కడ విధులు నిర్వ హిస్తున్న సిబ్బంది అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా, ఏకంగా దాడులు చేయడం జరుగుతోందని విద్యార్థినులు మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్న ఘటన రాష్ట్రంలో నిత్యకృత్యం అయ్యాయని జాతీయ మాల మహానాడు. అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ ఆవేదన వ్యక్తం చేసారు. అమానుషమైన చర్య పై ఎస్సీ గురుకులాల కార్యదర్శి, బాలలహక్కుల సంరక్షణ కమీషన్, మహిళా కమీషన్ వెంటనే ఆ గురుకులాన్ని సందర్శించి విద్యార్థుల ను వేదించిన ఉద్యోగులను సస్పెండ్ చేయాలని శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. పాలమాకుల ఎస్సీ గురుకులంలో జరుగుతున్న దాడుల పై రంగారెడ్డి ఈస్ట్, హైదరాబాద్ రీజినల్ కో ఆర్డినేటర్ తో తాము ఫోన్ ద్వారా సంప్రదించగా, సమస్య కస్తూర్బా విద్యా సంస్థలదని వారు నిర్లక్షిణ్యంగా తప్పించుకునే ప్రయత్నం చేశారని, ఇదే అంశంపై గురుకులాల కార్యదర్శి ని సంప్రదించగా ఆమె సైతం మాట్లడకుండా తన సెల్ కు మెసేజ్ చేయాలనీ, విద్యార్థినులపై ఇంతటి అమానూషం జరుగుతుందని చెపుతున్న స్పందించకుండానిర్లక్ష్యంగా సమాధానమివ్వడం ఆవిడకు ఎస్సీ, ఎస్టీ, బిసి, విద్యార్థుల పై వారికి ఏ మాత్రం మానవత్వం లేదని తెలిపోయిందని ఆయన విమర్శించారు.దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేని యెడల మొత్తం కులసంఘాలతో కలిసి కార్యాచరణ ప్రకటిస్తామని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని శ్రీకృష్ణ హెచ్చరించారు.

## ఎస్సి క్రిమిలేయర్, వర్గీకరణ ఒప్పుకోము. వర్గీకరణం జాతీయ జేఏసీ



హైదరాబాద్/మేజర్ న్యూస్ : ఏస్సి. ఎస్టీ వర్గీకరణ. క్రిమిలేయర్ అమలుకు వ్యతిరేకంగా పోరాటం ఉదృతం చేయాలని. వర్గీకరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తీర్మానంను రద్దు చేయాలని, చంద్రబాబు నాయుడు రాష్ట్ర సర్కార్ ను డిమాడ్ చేస్తూన్నామని. చైర్మబ్ వడ్లమూరిఅన్నారు. ఎస్సీ. ఎస్టీ. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే పోరాటాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గాంధీనగర్లో జరిగిన మీడియా సమావేశం లో సమితి జాతీయ చైర్మన్. సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ , పోరాట కార్యాచరణ ను ప్రకటించడం జరిగింది. సెప్టెంబర్ 2 వ తేదిన మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా. 11 వ తేదిన ప్రజా ప్రతినిధుల ఇళ్ల వద్ద ధర్నా. 16 వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయం. 27 వ తేదిన రాష్ట్ర స్థాయి ర్యాలీ. ధర్నా. విజయవాడ లో.. అక్టోబర్ రెండో వారం లో ఛలో అమరావతి సచివాలయం ముట్టడి కార్యక్రమం ను విజయవంతం చేయాలని కృష్ణ స్వరూప్ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పార్టీ ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్. జి. కె. బాబు. జాతీయ మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి మాదే సుజాత. రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ఉప్పాడ. రామచంద్రరెడ్డి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని.ఎన్టీఆర్ జిల్లా డి. వినయ్ కుమార్.కృష్ణ జిల్లా కన్వీనర్ నల్ల బోలు సామ్భిలు.సమితి ఏపీ రాష్ట్ర కన్వీనర్ ఆవుల ప్రవీణ్ కుమార్. రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ బి. డేవిడ్ రత్నకుమార్ రాష్ట్ర కో. కన్వీనర్స్ మదిరి. అంబేద్కర్. సుదర్శన అజయ్ కుమార్.ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ రాచూరి. విజయ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## కేపిహెచ్బిలో ఘనంగా నందమూరి సుహాసిని జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి,మేజర్ న్యూస్ : కూకట్ పల్లి టిడిపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ నందమూరి సుహాసిని జన్మదిన వేడుకలు కెపిహెచ్బి లోని రమ్య సెంటర్ దగ్గర తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కెపిహెచ్బి డివిజన్ ఇంచార్జ్ సత్తార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలను ప్రపంచ దేశాలకు తెలియజేసిన నందమూరి వారసురాలు అయినటువంటి నందమూరి సుహాసిని ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూకట్ పల్లిలో టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమని సత్తర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరి దీపక్ చౌదరి, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, రామకృష్ణ, రమాదేవి, పవన్, కొండల్, రేఖ, వసంత్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో బీజేపీ ముందుంటుంది : డా.ఎస్. మల్లారెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో బీజేపీ ముందుంటుందని, అందుకే ప్రజలు ముడోసారి మోదీని ప్రధానిని చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి అన్నారు. శనివారం ప్రగతినగర్ పార్టీ కార్యాలయంలో బీజేపీ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు వర్క్ షాప్ లో డా.ఎస్. మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 3వ తేదీ నుండి ప్రారంభం అయ్యే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీ అని, రాబోయే కాలంలో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ డా. ఎం ఆర్ ఎస్ రాజు, జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శులు సంతోష్ కుమార్ గౌడ్, మైలారం అశోక్, ఉపాధ్యక్షులు మదన్ గౌడ్, సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, కార్యదర్శులు మంజు, కార్యవర్గ సభ్యులు రాహుల్, కార్తీక్, యువమోర్చా ఉపాధ్యక్షులు అర్జున్, మహిళా మోర్చా అధ్యక్షురాలు నవ్య, ప్రధాన కార్యదర్శి సీత, స్థానిక నాయకులు రవీంద్ర, వేణుమాధవ్, రామ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజాఆలీని ఘనంగా సన్మానించిన ఉద్యోగులు

## జిహెచ్ఎంసి సిపిఆర్ఓకు రిటైర్మెంట్ శుభాకాంక్షలు తెలిపిన మీడియా మిత్రులు ఉద్యోగులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):పదవీ విరమణ పొందిన సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా అలీ ని శనివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్ లో శనివారం సిబ్బంది, మీడియా మిత్రులు ఘనంగా సన్మానించారు. సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ అయిన మహమ్మద్ ముర్తుజా అలీ 06.09.2021 సంవత్సరంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సిపిఆర్ఓ గా విధులలో చేరారు. వారు అప్పటి నుండి పదవీ విరమణ నాటి వరకు తమ విధుల పట్ల అంకిత భావంతో సేవలు అందించారు. అన్ని వేళల అందుబాటులో ఉండి అటు జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు, మీడియా కు వారధిగా ఎప్పటికప్పుడు సమాచారం అందించడంలో తనకు తానే సాటిగా నిరూపించుకున్నారు. గత మూడు సంవత్సరాల నుండి జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో, మీడియా ప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరి మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సిపిఆర్ఓ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి మున్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా



ప్రతినిధులు, పి.ఆర్.ఓ విజయలక్ష్మి, ఏ.ఎం.సి శారద, సూపరింటెండెంట్ లు శైలజ, పద్మ, సక్కుబాయి, సీనియర్ అసిస్టెంట్ లు మహమ్మద్ మోసిన్, రోహిత్, ఫోటోగ్రాఫర్ రమేష్, ఎం.సి.ఓ అబ్దుల్ సత్తార్, కంప్యూటర్ ఆపరేటర్లు ఆనంద్, శ్రీను, ఆఫీస్ సబార్డినేట్ లు అంజయ్య, మహేందర్, ఉమ, రమేష్, తౌఫిక్, అస్రఫ్, యాదగిరి, నరేందర్, శ్రీనివాస్, నర్సింగ్ రావు, ఠాకూర్, డ్రైవర్ సలాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు రెండు రోజుల భారీ వర్షాలవల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలి–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃరాబోవు రెండు రోజులపాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ ఏలర్ట్ను ప్రకటించిన నేపథ్యంలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సెక్రెటరియేట్నుంచి వివిధ శాఖల ఉన్నత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి భారీ వర్షాల నేపథ్యంలో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్తోకల్సి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని,ప్రాణ,ఆస్తి నష్టం కలుగకుండా అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఆమె సూచించారు. టెలి కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఏవిధమైన ప్రాణ,ఆస్తి నష్టం జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సోమవారం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సెలవును ప్రకటించడం జరిగిందని, జిల్లాలో 59 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగా తరలించాలని, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్,విద్యుత్,ఆర్. అండ్ బి. శాఖలతోపాటు బల్దియా అధికారులుకూడా నిరంతరం విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఏమైన సమస్యలు ఉన్నట్లయితే హైదరాబాద్ కలెక్టరేట్లోని కంట్రోల్ నెం.040–23202813/9063423979 అనే నెంబర్తోపాటు హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో 7416818610/9985117660,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో ఫోన్ 8019747481అనే నెంబర్కు ఫోన్చేసి,సమస్యలు,ఇబ్బందులను తెలియజేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్,ఆర్డీవోలు జ్యోతి,దశరథ్ సింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కమిసనర్ తాజ్ మోహన్‌రెడ్డి సేవలు ఆదర్శనీయం


## మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్






జవహర్ నగర్, మేజర్ న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్గా సుధీర్ఘకాలం పాటు అంకితభావం, నిబద్ధతతో ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి అందించిన సేవలను నేటి తరం అధికారులు, సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కార్పోరేషన్‌లో కమిషనర్గా విధులు నిర్వహిస్తున్న ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి పదవీ విరమణను పురస్కరించుకుని శనివారం కార్పోరేషన్ కార్యలయంలో మేయర్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పూల బోకేలు అందించి గజమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి సేవలు ఆదర్శనీయమన్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రజలతో నిత్యం మమేకమై పని చేసి కార్పోరేషన్ అభివృద్ధికి కృషి చేసిన అధికారులను ప్రజలెప్పుడు మరువరని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయటంలో అధికారులు ఎంతో నిబద్ధతతో కూడిన సేవలను అందించినప్పుడే ప్రజలు ఎప్పటికి గుర్తుంచుకుంటారని తెలిపారు. ఈసందర్భంగా తాజ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌తో ఉన్న అనుబంధాన్ని ఎప్పుడు మర్చిపోనన్నారు. జవహర్‌నగర్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పటికి ఉంటుందన్నారు. అనంతరం తాజ్‌మోహన్‌రెడ్డిని ఘనంగా సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు, కోఆపసన్ సభ్యులు, మెనేజర్ నాగేష్, రెవెన్యూ అధికారి గొర్లిల్ల ప్రభాకర్, బిల్ కలెక్టర్లు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాంనగర్‌లో రెండోరోజూ కూల్చివేతలు..!





ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃఅడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ మణెమ్మ కాలనీలో రోడ్డుకు అడ్డంగా ఉన్న ఆక్రమణను(1-9-18 సర్వేనెంబర్) రెండోరోజూ శనివారం జీహెచ్ఎంసీ అధికారులు ఆధ్వర్యంలో కూల్చివేతలు కొనసాగుతున్నాయి.రాంగనగర్ చౌరస్తాకు దగ్గరలోగల కల్లుకాంపౌండ్ను(వైష్టవి రెస్టారెంట్ అండ్ బార్కు సమీపంలో), దాని వెనుక ఉన్న ఇంటిని హైడ్రా అధికారులు, డీఆర్ఎఫ్ బృందాలు,పోలీసులు, జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు సిబ్బంది పర్యవేక్షణలో శుక్రవారం కూల్చివేసారు. ఉదయం ప్రారంభమైన ఈ కూల్చివేతలు సాయంత్రం 5గం.లవరకు కొనసాగాయి. కల్లుకాంపౌండ్ను, దానికి సంబంధించిన ఇంటిని మణెమ్మ బస్తీ రోడ్డుపై నిర్మించారని బస్తీవాసులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసిన్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన సందర్భంలోనూ, గత కొన్నిసంవత్సరాలుగా బస్తీవాసులకు, కల్లుకాంపౌండ్ నిర్వాహకులకు మధ్య వివాదాలు ఉన్నట్లు తెలుస్తుంది. బస్తీ నుండి 'ఎల్ 'షేప్‌లో మెయిన్‌రోడ్డుకు గతంలో రోడ్డు వుండేదని, దానిపై నిర్మాణాలు ఉన్నాయని బస్తీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు ఈ కూల్చివేతలు చేసిన్నట్లు తెలుస్తుంది. ఆక్రమణదారులు ముందుగా గేదలను కట్టి, కల్లు కాంపౌండ్, ఆ తరువాత బార్‌ను కట్టి రోడ్డును ఆక్రమణకు గురిచేసారని బస్తీవాసులు ఫిర్యాదు చేసిన్నట్లు తెలుస్తుంది. కల్లుకాంపౌండ్ యాజమాన్యం మాత్రం తమకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఇలా కూల్చివేతలు చేయడం పై ఆగ్రహం , ఆవేదన వ్యక్తం చేసారు.స్థానికి వివిధ పార్టీల నేతలు ఎవ్వరూ ఈ సంఘటనపై స్పందించేందుకు ముందుకు రాకపోవడం గమనార్హం. ఎన్నో ఏళ్ళుగా ఉన్న బస్తీవాసుల సమస్య నేటికి పరిష్కారం అయిందని పలువురు బస్తీవాసులు పేర్కొనడం జరిగింది. మొత్తంపై ఈ కూల్చివేతలతో ప్రజల్లో భయాందోళనలు ఒక వైపు మరో వైపు నిర్లిప్తత , ఉదాసీనత కన్పించింది!ఇది సీఎం నేతృత్వంలో నడుస్తున్న హైడ్రా వ్యవహారాలు కాంగ్రెస్‌కు లాభమా? నష్టమా? –అనే చర్చ స్థానిక ప్రజల్లో కన్పించింది!

# రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం





జీడిమెట్ల మేజర్ న్యూస్ : జన విజ్ఞాన వేదికకు సంబంధించిన ప్రతినిధులు శనివారం మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐదవ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. అనంతరం షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. అలాగే సూరారం డివిజన్ కు చెందిన నాయకులు స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.


# ఆగం మల్లమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కోలన్ గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శనివారం కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్ మాతృమూర్తి స్వర్గీయ ఆగం మల్లమ్మ పెద్ద కర్మ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి హాజరై నివాళు లర్పించారు. అనంతరం ఆగం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, గ్రామ పెద్దలు లీడర్ నరసింహ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, రమేష్ యాదవ్, బాచుపల్లి గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# డబ్బులు వసూలు చేసే చరిత్ర నాది కాదు వసూలు చేసినట్టు రుజువులు చూపించండి

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి,మేజర్ న్యూస్ : "ప్రజలారా బఫర్ జోన్ లో ఇండ్లు కట్టి పట్టాలు చేసి అమ్మి డబ్బులు తీసుకుని మోసం చేసిన నాయకుల ఇళ్లకు వెళ్లి పోరాటం చేద్దాం – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు.

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు నిన్న హైడ్రా కమీషనర్ కి వినతి పత్రాలు ఇచ్చి ఫోటోలు దిగి వాళ్ళందరూ ప్రజల దగ్గరికి వచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం ఎమ్మెల్యే గారికి సవాలు చేస్తూ.. నేను చాలా స్పష్టంగా అనేక వీడియోలలో కమిషనర్ గారితో సహా గాంధీ భవన్ ప్రెస్ తో సహా ఈరోజు కూడా మీకు స్పష్టత ఇస్తున్నాను, నేను గత ఎనిమిది సంవత్సరాల నుంచి కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని రోడ్ల మీద పోరాటం చేశాను, అనేక సమస్యల మీద పోరాటం చేశాను. ఎమ్మెల్యే గారు ఆరోపణ చేసినట్టుగా డబ్బులు వసూలు చేసే చరిత్ర నాకు లేదు, అలా డబ్బులు వసూలు చేసే చరిత్ర మీ షాడో లకి మీ అనుచరులకు మీ వాళ్లకే ఉంది. ఇది మీకు ఛాలెంజ్ దీనికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. విజయరామ రావు, జయప్రకాశ్ నారాయణ్ గారి కాలంలోని చెరువుల మ్యాప్ లను, మాధవరం కృష్ణ రావు ఎమ్మెల్యే అయినాక ఈ పది సంవత్సరాల కాలంలో ఇప్పటి చెరువుల మ్యాప్ లు తీసుకుంటే ఎన్ని చెరువులు నాళాలు ఆక్రమణలకు గురయ్యాయో తెలుస్తుందని ఆరోపించారు. ఎమ్మెల్యే గారు మీకు దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ తరుపు నుండి డబ్బులు వసూలు చేసిన వారిని చూపిస్తే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి వాళ్ళని పార్టీ నుండి సస్పెండ్ చేపిస్తానని అన్నారు. ప్రజలారా మీ దగ్గర ఎవరైనా నోటీసులు చూపించి డబ్బులు వసూలు చేస్తే వాళ్ళ మీద పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇవ్వండని అన్నారు. ఎమ్మెల్యే గారు ఆరోపణలు చేసిన విధంగా మా కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఎవరైనా వసూలు చేసి ఉంటే మీకు చేతనైతే మీకు దమ్ముంటే మీరు మాట్లాడింది నిజమైతే ఆధారాలతో నిరూపించి ఈ కూకట్ పల్లి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఎమ్మెల్యే గారు, ఎంపీ గారు పేద ప్రజల జోలికి వస్తే కబడ్ధార్ అంటున్నారు. పది సంవత్సరాల నుంచి మాధవరం కృష్ణ రావు ఎమ్మెల్యే అయినాక బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినాక మైసమ్మ చెరువు మరియు రంగనాయకి చెరువు సుందరీకరణ పేరుతో పెద్ద పెద్ద బడా బిల్డర్లకు అప్పచెప్పి అనేక మంది ప్రజా ప్రతినిధులు అందులో భాగస్వాములుగా ఉండి బఫర్ జోన్ లో ఇండ్లు కట్టి పట్టాలు చేసి అమ్మి సొమ్ము చేసుకుని ఈరోజు పేద ప్రజలకి అన్యాయం జరిగితే ఊరుకోము అంటున్నారు. కాబట్టి ప్రజలారా మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్న నాయకుల్ని గతంలో మీకు అమ్మి మీ దగ్గర డబ్బులు తీసుకున్న నాయకుల ఇళ్లకు వెళదాం అవసరమైతే మేము వస్తాం మిమ్మల్ని మోసం చేసింది వాళ్ళు కాంగ్రెస్ పార్టీ కాదు. మీకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు.

# రీ బిగ్ గ్రీన్ గణేశ వేడుకలు ప్రారంభించిన రీ-సస్టైనబిలిటీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: అవార్డు గెలుచుకున్న గ్రీన్ గణేశ కార్యక్రమం యొక్క 17వ ఎడిషన్ చరీ బిగ్ గ్రీన్ గణేశ కోసం 92.7 బిగ్ ఎఫ్ఎం తో తమ భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్నామని రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ (ఆర్ఈఎస్ఎల్) వెల్లడించింది. వృత్తాకార ఆర్థిక వ్యవస్థలో అంతర్జాతీయంగా అగ్రగామిగా, రీ సస్టైనబిలిటీ ఈ కార్యక్రమాన్ని మిషన్ లైఫ్ ప్రోగ్రాం కు అనుగుణంగా తీర్చిదిద్దింది. తద్వారా, ప్రపంచ వాతావరణ ప్రయత్నాలలో వ్యక్తిగత చర్యలు మరియు స్థానిక సంస్కృతుల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమం, కమ్యూనిటీలను నిమగ్నం చేస్తుంది, వినూత్న కార్యకలాపాల శ్రేణి ద్వారా పర్యావరణ అనుకూల అభ్యాసాలను ప్రోత్సహిస్తుంది. ఈ సంవత్సరం కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 15,000 కు పైగా పర్యావరణ అనుకూలమైన విత్తన గణేశ విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది, ఈ విగ్రహాలలో విత్తనాలు, ఎరువును పొందుపరిచారు. ఈ విగ్రహాలు , నిమజ్జన ఆచారాన్ని ఇంట్లో నిర్వహించడానికి భక్తులను అనుమతిస్తాయి. విగ్రహాన్ని పూల కుండిలో నిమజ్జనం చేయటం వల్ల విగ్రహం లోని విత్తనాలు మొక్కలుగా ఎదుగుతాయి. అవి కొత్త జీవితం యొక్క పుట్టుకకు ప్రతీకగా నిలుస్తాయి. శ్రోతలు ప్లాస్టిక్ బాటిళ్లను విరాళంగా అందించేందుకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్డబ్ల్యూఏ) వద్ద ప్రత్యేక కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేస్తారు. ఈ సీసాలు సృజనాత్మకంగా పూజా మండప అలంకరణలలో చేర్చబడతాయి, వాటిని అద్భుతమైన కళాఖండాలుగా మారుస్తాయి మరియు "ప్లాస్టిక్ కే విఘ్నహర్తా" (ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా సంరక్షకులు) ఆలోచనను ప్రచారం చేస్తాయి. ఈ సేకరించిన సీసాలు తరువాత రీసైకిల్ చేయబడతాయి లేదా అదే కమ్యూనిటీ లో ఒక బెంచ్‌గా పునర్నిర్మించబడతాయి, తద్వారా ఆచరణాత్మక మరియు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రదర్శిస్తాయి. గణేశోత్సవం జరిగినన్ని రోజులూ వాలంటీర్లు గణపతి మండపాల వద్ద పరిశుభ్రత మరియు పర్యావరణ అనుకూల పద్ధతులను నిర్వహించటం ద్వారా మద్దతు ఇస్తారు. బిగ్ ఎఫ్ఎం ఆర్ జెలు ఈ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటారు, పర్యావరణ అనుకూల జీవనాన్ని మరింతగా ప్రోత్సహించడానికి కమ్యూనిటీ సభ్యులతో అర్ధవంతమైన సంభాషణలలో పాల్గొంటారు. రీ సస్టైనబిలిటీ యొక్క సీఈఓ మసూద్ మల్లిక్ మాట్లాడుతూ "దేశం అంతటా అపారమైన ఆనందం మరియు వేడుకల సమయంగా గణేష్ చతుర్థి నిలుస్తుంది. ఈ సంవత్సరం, మా ప్రతిష్టాత్మక కార్యక్రమం , భవిష్యత్తు తరాలకు ప్రకృతిని సంరక్షించే దిశగా బాధ్యత తీసుకోవాల్సిన సందేశాన్ని ముందుకు తీసుకువెళ్తుంది, ఇది మా ' మిషన్ లైఫ్' సూత్రాలకు పూర్తి అనుగుణంగా ఉంటుంది. కొత్త మొక్కల ఎదుగుదలకు తోడ్పడే గణేశ విగ్రహాలను అందించడం మరియు కాగితం , ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం ద్వారా, పరిశుభ్రమైన, హరిత భారతావనిని సృష్టించాలనే మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము . బిగ్ గ్రీన్ గణేశ కార్యక్రమం, వేడుకల సమయంలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి రీ సస్టైనబిలిటీ యొక్క అంకితభావం తో చేస్తున్న ప్రయత్నాలకు ఉదాహరణగా నిలుస్తుంది .

# ఈస్ట్ మారుతీనగర్‌లో కార్పొరేటర్ పర్యటన



మౌలాలి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని ఈస్ట్ మారుతీనగర్ లో శనివారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, అధికారులతో కలిసి పర్యటించి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్య లను ఆమె దృష్టికి తీసుకుని వచ్చారు. వర్షం వచ్చిన ప్రతిసారి తమ ఇళ్ళ ముంగిట వరద, డ్రైనేజీ నీరు చేరుతుందని తాము తీవ్ర ఇబ్బందులను పడుతున్నామని కాలనీ వాసులు కార్పొరేటర్ తో మొరపెట్టుకున్నారు. ఈ సమస్య పరిష్కా రానికి తమ కాలనీలో వెంటనే ఆర్ సీసీ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీనికి సానుకూలం గా స్పందించిన కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ మాట్లాడుతూ..కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ మధురిమ, జలమండలి ఏఈ ఉదయ్, వర్క్ ఇన్స్పెక్టర్లు నరేందర్, మహేందర్, సంజయ్, ఈస్ట్ మారుతీనగర్ కాలనీ ప్రెసిడెంట్ కుమార్, మాధవాచారి, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మౌలాలి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ లోని వివిధ కాలనీలలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు సహకరించా లని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. ఈ మేరకు శనివారం ఆమె, జలమండలి సైనిక్ పురి కార్యాలయం జనరల్ మేనేజర్ వి.అశోక్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..సుమారు ఒక ఏడాది నుండి భూగర్భ డ్రైనేజీ ప్రపోజల్స్ పెండింగ్ లో ఉన్నాయని, దీంతో అనేక కాలనీలలో డ్రైనేజీ లు పొంగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. గతంలో ఇదే సమస్యపై మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందచేసినా స్పందన లేదన్నారు. మీరైనా చొరవ తీసుకుని యుజీడీ సమస్యను పరిష్కారించాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కోరారు.

# మణిపూర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలి

## కుకి స్టూడెంట్స్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మణిపూర్ రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటిస్తే రెండు తెగలు శాంతించేటువంటి అవకాశం ఉంటుందని కుకీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ నేతలు వెల్లడించారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో నేతలు లెట్కోలం సుజాతక్, ఫ్రాన్సిస్ హోయోకిప్, టోంగ్ మిన్ తాంగ్, డొన్జెల్ గ్రేసి ,కోర్గు సాయి, జై సి చాంగ్లీలు మాట్లాడారు. కుకి,మైతి తెగలు గత ఆరు నెలలుగా విడిపోయి దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి బిరెన్ సింగ్, హోంమంత్రి అమిత్షాల మధ్య జరిగిన సంభాషణ వీడియోల లీకేజీ తో ఘర్షణలు మరింత తీవ్ర స్థాయికి చేరినట్లు చెప్పారు. ఘర్షణలు తొలగి శాంతియుత వాతావరణం ఏర్పడాలంటే కేంద్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కారం చూపాలని కోరారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆర్మీ క్యాంపులు, నిషేధిత ప్రాంతాలు ఎల్లకాలము నిలబడవని విజ్ఞప్తి చేశారు. కనుక ఈ రెండు తెగలను సోదర భావంతో మెలిగేలా కేంద్ర ప్రభుత్వము చూడాలని అన్నారు. తక్షణమే మణిపూర్ రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించి, పాలన విభాగాలను సైతం వేరువేరుగా చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భౌగోళికంగా, సాంస్కృతికంగా, భాషాపరంగా తాము ఒక్కటే అయినా తమ మధ్య ఏర్పడిన అంతరాలు తమను విడదీస్తున్నాయని చెప్పారు. కనుక వెంటనే తమ విన్నపాన్ని కేంద్రం అంగీకరించి కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించి సామరస్య వాతావరణానికి సహకరించాలని వారు కోరారు.

# స్త్రీకి తన జీవితంలో మొదటి అనుభూతి చెందేది గర్భం దాల్చడం : డా లావణ్య

- ఐటీ కారిడార్లలోని మహిళలకు ఆలస్య గర్భం,
- హై-రిస్క్‌ప్రెగ్నన్సీ లపై అవగాహనా కార్యక్రమం నిర్వహించిన మెడికవర్ ఉమన్, చైల్డ్ హాస్పిటల్స్

హైదరాబాద్,మేజర్ న్యూస్ : స్త్రీ తన జీవితంలో మొదటి అనుభూతి చెందే అతి ముఖ్యమైన వాటిలో గర్భం దాల్చడం ఒకటి అని డా. లావణ్య ఎస్పి సుపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్స్ (సిఐడి– తెలంగాణ) అన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ మాదాపూర్ లో,ఐటి కారిడార్లలోని మహిళలకు ఆలస్యంగా గర్భం దాల్చడంతో హై రిస్క్ ప్రెగ్నెన్సీ లపై అవగాన కార్యక్రమాన్ని మెడికవర్ ఉమెన్ ,చైల్డ్ హాస్పిటల్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. లావణ్య ఎస్పి సుపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్స్ సిఐడి– తెలంగాణ, విశిష్ట అతిధులు గా ఆంచల్ బన్సల్ విద్యావేత్త,మహిళా సాధికారత ,బాలల హక్కులు, వ్యాపారవేత్త, కంటెంట్ క్రియేటర్, లావణ్య వల్లూరి అసోసియేట్ డైరెక్టర్ ఎచ్ ఆర్ ,టీఏఓ డిజిటల్ సొల్యూషన్స్ పాల్గొన్నారు. అనంతరం గర్భిణీ మహిళలకు మాతృదేవోభవ ప్రత్యేక



డెలివరీ ప్యాకేజీని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.లావణ్య సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్స్ (సిఐడి)తెలంగాణ మాట్లాడుతూ, నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్న మెడికవర్ ఉమన్, చైల్డ్ హాస్పిటల్స్ వైద్యులను అభినందించారు.

# ప్రజాధనాన్ని చేతులారా వృధా చేస్తున్న బల్దియా-జలమండలి అధికారులకు రివార్డులు ఇచ్చి పట్టంకట్టాలి

▶▶ రాజుల సొమ్ము రాళ్ళపాలు అనే చందంగా మారుతున్న అభివృద్ధి పనులు... ▶▶ రోడ్డు త్రవ్వు....మూసేయ్.... మళ్ళీ రోడ్డు త్రవ్వు....మూసేయ్.... ▶▶ సంబంధిత అధికారులకు-కాంట్రాక్టర్లకు కాసుల వర్షాన్ని కురిపిస్తున్న తికమక అభివృద్ధి పనులు...



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: "రాజుల పైసా రాళ్ళ పాలు "అనే సామెత అక్షరాల నిజం చేస్తున్నారు మన స్థానిక ప్రజా ప్రతినిధులు....సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు.... కాంట్రాక్టర్లు.... కమీషన్లకోసం ఇంజినీరింగ్ అధికారులు పైప్ లైన్ నిర్మాణ పనుల పేరిట త్రవ్విన రోడ్డునే,కేవలం రెండు,మూడు నెలల్లోనే తిరిగి రోడ్డును త్రవ్విస్తూ పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టి శభాష్ అనిపించుకుంటున్నారు. ఈ సంఘటన అక్షరాల జియాగూడ కమేళా ప్రధాన గేట్‌నుంచి కేసరి హనుమాన్ చౌరస్తా ప్రధాన రోడ్డు మార్గంనుచూస్తే వాస్తవాలు బట్టబయలు అవుతాయి. గత ఏడాది ఈ మార్గంలోనే సుమారు నెల రోజులపాటు ఈ మార్గంలో రోడ్డు రాకపోకలు నిలిపివేయడమేగాక, ఆర్టీసి బస్సులనుకూడ దారిమళ్ళించి,భారీ వర్షపునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టి, అనంతరం సి.సి.రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. అయితే నూతనంగా రెండు,మూడు నెలల క్రితం వేసిన రోడ్డును మళ్ళీ త్రవ్వి తిరిగి కొత్త సివరేజీ పైప్‌లను వేస్తున్నారు. ఈ విషయం గురించి "మేజర్‌న్యూస్" అక్కడ పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టిన వ్యక్తిని అడిగితే, డెప్త్ తక్కువగా ఇవ్వడంవల్లనే, తిరిగి పైప్‌లైన్ వేయవల్సి వస్తోందని,అయినా సంబంధిత కాంట్రాక్టర్ నిత్యం వందలాది ద్విచక్ర,భారీ వాహనాలు,ఆర్టీసి బస్సులు రాకపోకలు కొనసాగించే ప్రధాన రోడ్డులో పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపడుతున్నప్పుడు, ఏమాత్రం వాహనాలు రాకపోకలు కొనసాగించే సమీప రోడ్డు మార్గంలో ఏమాత్రం నిర్మాణ పనుల హెచ్చరిక బోర్డుసైతం ఏర్పాటు చేయకపోవడంతో,ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహనాదారులు పడరానిపాట్లు పడవల్సి వచ్చింది. మొత్తానికి ఈ రోడ్డు మార్గం రోడ్డును త్రవ్వాలి పైప్‌లు వేయాలి....తిరిగి రోడ్డును త్రవ్వాలి....పైప్‌లు వేయాలనే చందంగా మారింది. ఇంతకి ఈ మార్గం రోడ్డును త్రవ్వడంలో ఇంజినీరింగ్ అధికారులు ఏందుకు డెప్త్ తక్కువగా ఇచ్చి,నిర్మాణ పనులను కాంట్రాక్టర్లకు ఇచ్చారో,వారికే తెలియాలి. వారి అతి తెలివికి అవార్డు ఇవ్వవల్సిందే సుమా..... మొత్తానికి జియాగూడ కమేళా రోడ్డునుంచి కేసరి హనుమాన్ చౌరస్తా రోడ్డుకు వెళ్ళే ప్రధాన రోడ్డులో పైప్‌లైన్ నిర్మాణ పనులు "తలా పాపం- తిలా పిడికెడు" అనే చందంగా మారిందనడంలో ఏలాంటి సందేహంలేదు. అభివృద్ధి పనుల పేరిట సంబంధిత ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు ఏవిధంగా వ్యవహారిస్తున్నారో,ఈ రోడ్డు మార్గంలో చేపడుతున్న పైప్ లైన్ పనులే తగిన సాక్ష్యంగా నిలుస్తుంది. ఇక పురానాపూల్ చౌరస్తానుంచి రంగానాథ్‌స్వామి ఆలయం చౌరస్తావరకుగల ప్రధాన రోడ్డు దుస్థితిచూస్తే,ముక్కుమీద వేలువేయవల్సిందే. ఏందుకంటరా.... ఇక్కడి ప్రధాన రోడ్డులోకూడ పైప్‌లైన్ నిర్మాణ పనుల పేరిట రెండు నెలలపాటు నత్తనడకగా పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. అయితే రోడ్డును త్రవ్వి పైప్‌లైన్ పనులు చేపట్టారు సరే.... అయితే పైప్‌లైన్‌వల్ల అధ్వాన్నంగా మారిన ప్రధాన రోడ్డును పూర్తిగా చదును చేయకుండా,తూ తూ మంత్రంగా గుంతలమయంగా మారిన వాటిమీద తాత్కలికంగా కంకర మట్టిపోసి చేతులుదులుపున్నారు. ఈ కంకర మట్టికూడ చిన్నపాటి వర్షానికే, ఆకంకర మట్టి కొట్టుకుపోవడంతో, ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే ద్విచక్రవాహనాదారులు స్థానిక ప్రజా ప్రతినిధులమీద, సంబంధిత అధికారులమీద దుమ్మెత్తి పోస్తున్నారు. తమ బస్తీ ప్రధాన రోడ్డు అంటే అందరికి ఇంత అలుసా.... తామేమి పాపం చేశాం... అధ్వాన్నంగా మారిన తమ బస్తీ ప్రధాన రోడ్డు అంటే ఏవరికి పట్టింపు లేదా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా జియాగూడ అంటేనే వైన్స్ షాపులకు,బార్ షాపులకు అడ్డాగా మారడమేగాక, టిఫిన్ సెంటర్లకుకూడా అడ్డాగా మారింది. జియాగూడవాసులు ప్రభుత్వానికి మద్యం కొనుగోలు పేరిట ప్రతినిత్యం లక్షలాది రూపాయలను ప్రభుత్వ ఖజానాలో జమ చేస్తున్నప్పటికి , ఇక్కడి ప్రధాన రోడ్డుమాత్రంఅధ్వాన్నంగా మారిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని స్థానిక మహిళలు వాపోతున్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చిన,ఏ ప్రజా ప్రతినిధి వచ్చిన తమ బస్తీ రోడ్డు సమస్యలుమాత్రం "ఏక్కడ వేసిన గొంగడి అక్కడనే " అనే చందంగా మారిందంటూ స్థానికులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై హైడ్రా ఫిర్యాదు

**హైడ్రా ఫిర్యాదు మేరకు ఆరుగురు అధికారులపై కేసులు నమోదు చేసిన సైబరాబాద్ పోలీసులు**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : చెరువుల ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపట్టిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇరిగేషన్ శాఖ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని మదీన గూడ ఈర్ల చెరువు బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపట్టారని స్వర్ణలత, కృష్ణ కిషోర్ల పై ఇరిగేషన్ శాఖ అధికారులు మియాపూర్ పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు ఆధారంగా మియాపూర్ పోలీసులు నిర్మాణదారుల మీద కేసు నమోదు చేశారు. నిజాంపేట్ ఎర్రకుంటలో అక్రమ నిర్మాణాలు చేపట్టాడని మ్యాప్స్ ఇన్ఫ్రా ఎండి సుధాకర్ రెడ్డి పై ఇరిగేషన్ శాఖ అధికారులు పిర్యాదు చేయగా, బాచుపల్లి పోలీసు స్టేషన్ లో కేసు నమోదైంది. ఈ నిర్మాణాలను హైడ్రా ఇప్పటికే కూల్చివేసిన విషయం తెలిసిందే.అధికారుల పైనా క్రిమినల్ కేసులు... చెరువుల్లో కట్టడాలకు అనుమతులిచ్చిన అధికారులపైనా హైడ్రా చర్యలు తీసుకుంది. ఆరుగురు అధికారులపై సైబరాబాద్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. హైడ్రా సిఫార్సు మేరకు సైబరాబాద్ ఈఓడబ్లు వింగ్‌లో కేసులు నమోదు చేసిన సీపీ అవినాష్ మహంతి. నిజాంపేట మున్సిపల్ కమిషనర్ రామకృష్ణపై, చందానగర్ డిప్యూటీ కమిషనర్ సుదామ్ష్, బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్‌పై, మేడ్చల్-మల్కాజ్‌గిరి ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులుపై, హెచ్ఎండిఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్‌కుమార్‌లపై, హెచ్ఎండిఏ సిటీ ప్లానర్ రాజ్‌కుమార్‌లపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# సైబరాబాద్‌లో ఆరుగురు పోలీస్ అధికారుల పదవీ విరమణ

**- పదవీ విరమణ పొందిన సిబ్బందికి సీపీ అవినాష్ మొహంతి ఆత్మీయ సన్మానం - ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలి: సైబరాబాద్ సీపీ**



కొండాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషనలలో పనిచేస్తున్న 6 పోలీసు అధికారులు పదవీ విరమణ చేసారు. సైబరాబాద్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న బాలానగర్,రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్ట్ ,గచ్చిబౌలి, సైబరాబాద్ ఆవరణలోని పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు శనివారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా వారిని సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పదవీ విరమణ సహజమని, ఇన్నిరోజులు ఉద్యోగరీత్యా బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారికి అందాల్సిన పారితోషికాలకు



సంబంధించిన పత్రాలు, బెనిఫిట్ ఫండ్ నగదును అందజేశారు.జాయింట్ సీపీ (ట్రాఫిక్) డి. జోయల్ డేవిస్,ఈఓడబ్ల్యు డీసీపీ ప్రసాద్,ఏడిసిపి (అడ్మిన్) రవిచందన్ రెడ్డి,సిఎస్ డబ్ల్యు ఏడిసిపి శ్రీనివాసరావు, హెడ్ క్వార్టర్స్ ఏడిసిపి షమీర్, ఎసిపి (అడ్మిన్) ఇంద్రవర్ధన్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ జగదేశ్వర్, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ , హిమాకర్, ఏఎస్ఐ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళా ప్రదర్శన..



ఫ్యూచర్ టీచర్స్ అకాడమీ బాలలు ప్రసాద్ లాబ్స్ లో కళా ప్రదర్శన ఇచ్చారు.అకాడమీ డైరెక్టర్ రేవతీ ప్రసాద్ బాలలను అభినందించారు :ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజెట్ న్యూస్

# ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోక తప్పదు..



కొంపల్లి మేజర్ న్యూస్ : ఆరోగ్యంగా ఉడడం చాల అవసరం. ఎందుకంటే ఏది కోల్పోయిన సంపాదించుకోగలం కానీ.. ఆరోగ్యాన్ని కోల్పోతే సంపాదించుకోలేం.. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నారు కొందరు. మరికొందరు ఆరోగ్యంగా ఉండేదుకు సమయం కేటాయించిన ఆరోగ్యాన్ని మాత్రం సంరక్షించుకోలే పోతున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని, ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోక తప్పదంటున్నారు నిపుణులు. శనివారం కామారెడ్డి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. కాకర్ల సుబ్బారావు, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ సెంటర్, పిజీడిఎం హాస్పిటల్ మేనేజ్‌మెంట్ టీమ్, (ఏఎస్సిఐ) అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, డీన్ శుభోధ్ కందమూడన్, ప్రొఫెసర్లు డా. ప్రియదర్శిని, డా. రేష్మా గోపన్, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఆ కాలేజ్ ప్రిన్సిపాల్ గా డా. సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ డా. డి. శ్రావణి, ఆర్. ఉదయిని, ఫ్యాకల్టీ ఉన్నారు. ఈ ఆరోగ్య అవగాహన కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం మహిళల ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, సైబర్ భద్రత, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో ఈ సమస్యలు ముఖ్యమైనవిగా భావించబడుతున్నాయి. ఆరోగ్యం అన్నది సంపద అని భావించి, ఏఎస్సిఐ టీమ్ విద్యార్థులకు ఈ విషయాలపై అవగాహన కల్పించారు.

సూర్య
www.suryaa.com
మల్కాజిగిరి జోన్ ఇన్‌ఛార్జ్ కావలెను
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# అంతర్జాతీయ వీడియో పోటీలలో 'వావ్ మాస్కో' విజేత ఆడియారాహ్మా తాఖా

## - మాస్కో అందాలకు ముగ్ధులైన ఫొటోగ్రాఫర్లు





హైదరాబాద్, మేజర్ న్యూస్ : మాస్కోలో నిర్వహిస్తున్న 'వావ్ మాస్కో' అంతర్జాతీయ వీడియో పోటీలలో ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీ సెపులు నొవెంబర్ (ఐటీఎస్), హైర్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (హెచ్ఎస్ఈ) యూనివర్సిటీ పీటర్స్‌బర్గ్ భాగస్వామి విద్యార్థి ఆడియారాహ్మా తాఖా విజేతగా నిలిచారు.

ఈ అవార్డు వేడుక మాస్కోలోని సినిమా మ్యూజియం వీడీఎన్కేహెచ్ లో నిర్వహించారు. ఈ విద్యార్థికి బహుమతిగా మాస్కోపై ఒక సినిమా తీసే అవకాశం లభించింది. దీని ప్రదర్శన ఆగస్టు 24న మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో భాగంగా జర్యాద్యే పార్క్‌లోని స్మాల్ యాంపీ థియేటర్‌లో జరిగింది. 'ఫోరమ్ మాస్కో 2030 – ది హోమ్ ఆఫ్ ది ఫ్యూచర్' ఫ్రేమ్‌వర్క్‌లో నిర్వహించారు. ఇది బ్రిక్స్ దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు, మాస్కో పట్ల ప్రేమను ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా తాఖా మాట్లాడుతూ ఈ నగరంపై అంతగా అవగాహన లేదన్నారు. చిన్నప్పుడు నా మదిలో ఏర్పడిన చిత్రం.. రెడ్ స్క్వేర్‌లోని సెయింట్ బాసిల్ క్యాథెడ్రల్ మాత్రమే కనిపించిందని తెలిపారు. మొదటిసారి ఇక్కడికి వచ్చినప్పుడు మాస్కో వైవిధ్యాన్ని చూసి ఆశ్చర్యపోయానన్నారు. ఇది నా అంచనాలకు మించి ఉందన్నారు. చారిత్రక వారసత్వం, ఆధునిక కలయిక ఈ నగర జీవితంపై స్క్రిప్ట్ రాసేందుకు ప్రేరణ ఇచ్చిందన్నారు.
అంతకు ముందు మాస్కోలోని అంతర్జాతీయ ఫోటో ఎగ్జిబిషన్ 'బిగ్ సిటీస్ ఇన్ మాస్కో' ప్రారంభమైంది. ఈ ప్రదర్శనలో రష్యా, ఇండియా, బ్రెజిల్, చైనా, దక్షిణాఫ్రికా దేశాల ఫోటోగ్రాఫర్ల ఫోటోలు నగరంలోని 10 ప్రదేశాల్లో ప్రదర్శించబడ్డాయి. ఈ ప్రాజెక్ట్‌లో పాల్గొన్నవారు ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. దాదాపు రెండు వారాలు మాస్కోలో చిత్రాలు తీసి.. నగరంలోని ఆధునిక అందాలను అందిపుచ్చుకోవడానికి ప్రయత్నించారు.

# ఏ దేశమైనా స్వావలంబన సాధించాలంటే అత్యాధునిక సాంకేతికతలో స్వయం సమృద్ధి సాధించాలి

**- రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారు డాక్టర్ సతీష్ రెడ్డి**

**- 'వేద జ్ఞానం, ఆధునిక సాంకేతికతల'పై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభం**





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఏ దేశమైనా స్వావలంబన సాధించాలంటే అత్యాధునిక సాంకేతికతలో స్వయం సమృద్ధి సాధించాలని ముఖ్య అతిథిగా విచ్చేసిన రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారు, జీఓఐ, ఎఫ్ఆర్ చైర్మన్, డీఆర్డీఓ డాక్టర్ జీ సతీష్ రెడ్డి తెలిపారు. 'వేద జ్ఞానం, ఆధునిక సాంకేతికతల'పై నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సును హైదరాబాద్‌లోని టీ హబ్ లో ఆయన ప్రారంభించారు. గౌరవ అతిథిగా బిట్స్ వైస్ ఛాన్సలర్, గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, ఐఐటీ ఢిల్లీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రాం గోపాల్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దిశగా భారత్ మంచి పురోగతి సాధిస్తుందన్నారు. దేశీయ ఉత్పత్తి, ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతుందని చెప్పారు. విపరీతమైన ఒత్తిళ్లను తట్టుకునేలా రూపొందించిన జలాంతర్గాములతో సహా సముద్రయాన అనువర్తనాల కోసం ప్రత్యేకమైన స్టీల్స్ నుంచి ఐఎన్ఎస్ విక్రాంత్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ నిర్మాణంలో ఉపయోగించిన దాదాపు 80 శాతం మెటీరియల్ స్థానికంగా లభించినదేనన్నారు.
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆవిష్కరణలతో ప్రాచీన శాస్త్ర విజ్ఞానాన్ని ఈ సదస్సు అందంగా తీర్చిదిద్దుతుందన్నారు. భారతదేశాన్ని 'విశ్వ గురువు'గా విజ్ఞానం, ఆవిష్కరణలలో గ్లోబల్ లీడర్‌గా చూడాలన్న మా దృష్టికి మమ్మల్ని దగ్గర చేస్తుందన్నారు. హైదరాబాద్ పరిశోధన, అభివృద్ధి కేంద్రంగా నిలుస్తుందన్నారు. గత దశాబ్దంలో అనేక సంస్థలు, ల్యాబ్‌లు దేశంలో అనేక పదార్థాలను ఉత్పత్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. వేద శాస్త్రాలలో నిరూపితమైన సాంకేతికతలు ఉన్నాయన్నారు. గూఢ లిపి శాస్త్రం వంటి మెటీరియల్స్‌లో క్రిప్టోగ్రఫీ నేపథ్య అంశాలు చాలా ఉన్నాయన్నారు. ఎస్ఆర్ఐవీటీ నిర్వహిస్తున్న పరిశోధన, వివిధ పదార్థాలతో బయటకు రావడం ఈ ప్రాంతంలో ఒక సాక్ష్యమన్నారు. గత 25 సంవత్సరాలుగా ఇది దేశంలోని వివిధ సంస్థలతో కలిసి పని చేసిందన్నారు. వారికి అవసరమైన పదార్థాలు అది డీఆర్డీఓ, సీఎస్ఐఆర్, ఇస్రో, అటామిక్ ఎనర్జీ, బహుళ ప్రాజెక్టులు చేపట్టబడ్డాయని చెప్పారు. ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. అనేక సందర్భాల్లో ఎస్ఆర్ఐవీటీ ఉపయోగించే ప్రక్రియ ఆధునిక శాస్త్రంలో అనుసరించిన ప్రక్రియ కంటే చాలా సమర్థవంతంగా ఉన్నట్లు తేలిందన్నారు. ఈ కాన్ఫరెన్స్‌కు హాజరవుతున్న శాస్త్రి, పరిశోధనా శాస్త్రవేత్తలను మెటీరియల్‌ని గుర్తించి, దానిపై పని చేసి, వాటిని ఉత్పత్తి చేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నానని తెలిపారు. విద్యాసంస్థలు చాలా ఆలస్యంగా వేద శాస్త్రాలపై ఆసక్తిని కనబరుస్తున్నాయన్నారు. ప్రొఫెసర్ రాంగోపాల్ రావు మన వారసత్వం నుంచి వచ్చిన సాంకేతికతలపై ఆసక్తిని కలిగి ఉండటం గురించి మాట్లాడటం విన్నామన్నారు.
వేద శాస్త్రాల నుంచి వచ్చిన ఫలితాలు ఈ దేశం అభివృద్ధి చెందడానికి సహాయ పడతాయన్నారు. ఈ దేశానికి అవసరమైన పదార్థాలను ఉత్పత్తి చేయగల స్థితిలో మనం ఉండాలన్నారు. ఇకపై మనం దిగుమతి చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. స్వదేశీ ప్రక్రియ ద్వారా ఉత్పత్తి చేయబడిన పదార్థాన్ని ఎగుమతి చేసే స్థితిలో ఉన్నామన్నారు. ఆధునిక శాస్త్రాలతో పురాతన శాస్త్ర సాంకేతికత మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి ఐకాన్ భారత్ పని చేస్తుందన్నారు.
ఈ సందర్భంగా ప్రొఫెసర్ వీ రాంగోపాల్ రావు మాట్లాడుతూ శాస్త్రి చేస్తున్నది చాలా ఆకర్షణీయంగా ఉందన్నారు. డీఆర్డీఓ వంటి సంస్థలు వ్యూహాత్మక అనువర్తనాల కోసం శాస్త్రి ఉత్పత్తి చేసిన ఈ మెటీరియల్ ఉపయోగించాయన్నారు. ఇది ఒక అద్భుతమైన పని అన్నారు. ప్రాచీన విజ్ఞాన శాస్త్రాన్ని ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి వారధిగా తీర్చిదిద్దేందుకు ఆయన లాంటి వారు మరింత మంది ముందుకు రావాలన్నారు. బిట్స్ పిలానిలో శాస్త్రితో కలిసి పని చేయడానికి ఆసక్తిగా ఉన్నామన్నారు. తద్వారా ఎక్కువ మందికి ఈ జ్ఞానం వెళ్తుందన్నారు. సమాజ ప్రయోజనం కోసం ఏదైనా చేయగలరన్నారు. ప్రాచీన విజ్ఞాన శాస్త్ర అన్వేషణ జాతీయ ఉద్యమంగా మారాలన్నారు. ఇలాంటి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చే విషయంలో పెద్దగా ఆసక్తి చూపడం లేదన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏబీఎస్ శాస్త్రి మాట్లాడుతూ మన మహర్షులు చెప్పినది చాలా శాస్త్రీయమైనదన్నారు. ప్రకృతితో ముడిపడి ఉందన్నారు. మహర్షులు వేదాల ఆధారంగా అనేక సాంకేతిక గ్రంథాలను రచించారన్నారు. గ్రంథాలు మానవజాతి సంక్షేమం కోసం ఋషులు రచించిన అనువర్తిత వేద శాస్త్రాలు అన్నారు. నిజానికి ఐఐటీ మద్రాస్ సంప్రదాయ పద్ధతి ద్వారా ఉత్పత్తి చేయబడిన పదార్థాన్ని పరీక్షించిందన్నారు. నేను ఉపయోగించిన ప్రక్రియ ఆధునిక ప్రక్రియల కంటే మెరుగైన లక్షణాలతో కూడిన మెటీరియల్ అని నిర్ధారించిందని తెలిపారు. ఇది శాస్త్రీయ సమాజంలో ఆసక్తిని రేకెత్తించిందన్నారు. మూలకాల నుంచి శ్లోకా ఆధారంగా నానో జింక్ ఆక్సైడ్‌ను అభివృద్ధి చేశామన్నారు. వేద శాస్త్రాలు అధునాతన శాస్త్రాలు అని, పురాతన శాస్త్రాలు కాదని తెలిపారు. పూర్తిగా వేద శాస్త్రాల ఫలితాల ఆధారంగా చాలా నానో పదార్థాలను అభివృద్ధి చేశామన్నారు. ఐఐటీ మద్రాస్‌లో నన్ను నానో శాస్త్రి అని పిలిచేవారన్నారు. ఎందుకంటే, నేను వారి ప్రతి నానో అవసరాలకు ఒక పరిష్కారాన్ని తయారు చేశానని చెప్పారు.

## తమిళనాడులోని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పని చేసే సర్జికల్ అంకాలజిస్టులకు శిక్షణ అందించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇనిస్టిట్యూట్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ ను తమిళనాడు ప్రభుత్వం ప్రభుత్వ వైద్య శాలలో పని చేసే సర్జికల్ ఆంకాలజిస్టులకు గైనకలాజికల్ క్యాన్సర్ల చికిత్సపై ప్రత్యేక శిక్షణ అందించడానికి ఎంపిక చేసింది. ఇలా ఒక రాష్ట్రంలో పని చేసే వైద్యులకు నైపుణ్య శిక్షణకు బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ ఎంపిక కావడం సంస్థకు ఎంతోగర్వకారణంగా ఉందని వారు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తమిళనాడు ప్రభుత్వ వైద్యశాలలో పని చేసే సర్జికల్ ఆంకాలజిస్టులకు శస్త్ర చికిత్సకు సంబంధించిన నైపుణ్య శిక్షణతో పాటూ ఈ క్యాన్సర్ల చికిత్స విధానాలకు సంబంధించిన ప్రత్యేక శిక్షణ అందించబడుతుందన్నారు.
రెండు వారాల పాటూ అందించే ఈ ప్రతిష్టాత్మకమైన శిక్షణా కార్యక్రమాన్నిజపాన్ అంతర్జాతీయ సహకార ఏజెన్సీ వారి సహకారంతో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంభ సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో నాన్ కమ్యూనికబుల్ డిజీసెస్ (అంటువ్యాధి కాని రోగాలు) యొక్క నియంత్రణ మరియు నివారణ ప్రాజెక్టులో భాగంగా నిర్వహించడం జరుగుతుంది. తద్వారా తమిళనాడు రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాది నివారణ మరియు నియంత్రణకు సంబంధించి అవసరమైన పరిపాలనాపరమైన, వైద్య పరమైన నైపుణ్యాన్ని పెంపొందించాలనేది కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించిన అవగాహన ఒప్పందాన్ని ఇంటర్నేషనల్ డెవలెప్మెంట్ సంటర్ ఆఫ్ జపాన్ , జికా తరపున ప్రాజెక్టును అమలు చేస్తున్న సంస్థ మరియు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ ల మధ్య జరిగిందనీ, ఈ ఒప్పందం ప్రకారం తమిళనాడు ప్రభుత్వ వైద్యులకు అదికారికంగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వారు శిక్షణ అందించడానికి వీలు కలుగుతుందన్నారు.
ఈ ఒప్పందం ప్రకారం మొట్ట మొదటి శిక్షణా కార్యక్రమాన్ని 5 ఆగష్టు 2024 నుండి 30 ఆగష్టు 2024 మధ్య తమిళనాడు ప్రభుత్వ వైద్య శాలల నుండి వచ్చిన 8 మంది ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్టులకు చెందిన రెండు బృందాలకు అందించబడిందని,
ఈ సందర్భంగా డా. టి సుబ్రహ్మణ్యేశ్వర రావు, మెడికల్ డైరెక్టర్ మరియు సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి మాట్లాడుతూ ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కారణంగా ప్రభుత్వ హాస్పిటల్స్ లో ప్రత్యేక నైపుణ్యంతో కూడిన క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన చికిత్స మెరుగుపడే అవకాశాలున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత స్థాయి నైపుణ్యాన్ని అందించగలగడం వలన ప్రభుత్వ హాస్పిటల్స్ లో గైనకలాజికల్ క్యాన్సర్స్ తో భాదపడుతున్న వారికి ఎంతో స్వాంతన చేకూరుతుందనడంలో సందేహం లేదని అభిప్రాయపడ్డారు. ఇంతటి మహత్తరమైన కార్యక్రమంలో భాగస్వామి కావడం తమకు ఎంతో గర్వకారణమైన విషయమని పేర్కొన్నారు.

# ఉజ్వాల పురస్కారాలు ప్రదానం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : వేణుమాధవ శర్మ(మహంకాళి ఆలయం)ముఖ్యఅతిథిగా హాజరై ఉజ్వల సాంస్కృతిక సేవాసంస్థ లష్కర్ బోనాల అవార్డులను బెస్ట్ బోనం, పోతరాజు,ఫలహారం బండ్లకు ప్రదానం చేసారు.దైవజ్ఞశర్మ, బాలరాజు ముదిరాజు,సుభాషిణి మాతాజీ పురస్కార గ్రహీతలను అభినందించారు. శివనరసింహన్(కేరళ జ్యోతిష్యం)తో పాటు పలువురిని అభినందించారు. సంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## ఆకట్టుకున్న ప్రత్యేక శాస్త్రీయ నృత్యం - ఐదుగురు ప్రముఖ నృత్యకారుల ప్రదర్శన



హైదరాబాద్, మేజర్ న్యూస్ : అన్నమాచార్య కవితా సౌందర్యపై ప్రత్యేక శాస్త్రీయ నృత్య ప్రదర్శన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం నిర్వహించారు. ఈ ప్రదర్శన ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రేక్షకుల కరతాళధ్వనులతో ప్రాంగణం హోరెత్తింది. భారతదేశంలోని ఐదుగురు ప్రముఖ నృత్యకారులు ఆనంద శంకర్ జయంత్, అనుపమ కైలాష్, దీపికా రెడ్డి, గోపికా వర్మ, వియాభా అరేకర్ ప్రదర్శన ఇచ్చారు. భరతనాట్యం, కూచిపూడి, మోహినియాట్టం శైలిలో ఈ ప్రదర్శన సాగింది. హైదరాబాద్‌కు చెందిన స్వర్గీయ సత్తిరాజు వేణుమాధవ్ సంగీతం సమకూర్చారు.

భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, శంకరానంద కళాక్షేత్ర, తెలంగాణ ప్రభుత్వం, సాంస్కృతిక శాఖ సహకారంతో ఈ తామ్రపాత్ర లైవ్ ప్రేక్షకులను మైమరపించింది. ఆనంద శంకర్ జయంత్ ప్రధానమంత్రి మన్ కీ బాత్‌లో ప్రస్తావించబడిన కుట్టి కహానీ, ఈ సిరీస్ తామ్రపాత్ర వంటి శాస్త్రీయ కళను ప్రోత్సహించడంలో సంవత్సరాల తరబడి విశేష సేవలందిస్తున్నారు.

ముందుగా అన్నమయ్యకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వైభవ్ అరకర్ కృష్ణుడి పాత్రలో మధురకు వెళ్లే ముందు రాధతో తన చివరి క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఒక రాజనీతిజ్ఞుడిగా నటించడం ద్వారా ఒక ఆవేదనను మన ముందుకు తెచ్చారు. గోపికా వర్మ, తన మోహినియాట్టం నృత్యశైలిలో రాధగా తన పాత్రను బాగా పోషించారు. కృష్ణుడితో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. ఆమె ప్రదర్శన అరుదైన సంస్కృత సంకీర్తనతో రాధ జ్ఞాపకాలను, భావాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సంప్రదాయ నృత్య రూపాల కలయిక ప్రేక్షకులను మంత్ర ముగ్ధలను చేసింది.

శ్రీ వేంకటేశ్వరులను కీర్తిస్తూ ప్రముఖ కూచిపూడి నాట్య విదుషి గురువు దీపికా రెడ్డి ప్రత్యేక శైలిలో అన్నమయ్య కీర్తనను ఆవిష్కరించారు. అనుపమ కైలాష్ ఆలమేలుమంగా పాత్రను ధరించారు. తన భర్త కోసం విరహంగా ఎదురు చూస్తున్న ఆమె.. అద్భుతమైన అభినయంతో భావోద్వేగాలతో ప్రేక్షకులను ఆ దేవి అంతరంగ చింతనలోనికి తీసుకెళ్లారు.

ప్రముఖ భరతనాట్యం నాట్యకారిణి ఆనంద శంకర్ జయంత్ ఆలమేలుమంగ, వెంకటేశ్వరుల సమాగమాన్ని వర్ణించే సంకీర్తన ద్వారా ప్రేక్షకులను మైమరిపించారు. ఈ కీర్తనలో కవి 'ఓ వెంకటేశ్వరా, దేవి ప్రతి స్వభావమూ నీకు కాల చక్రం మార్పులా కనిపిస్తుంది' అని వర్ణించారు. ఆనంద శంకర్ తన శైలి, సున్నితమైన అభినయంతో ఈ దివ్య జంటను సాక్షాత్కారంలా ప్రేక్షకుల ముందుకు తెచ్చారు. ఈ ప్రదర్శన ముగిసిన వెంటనే ప్రేక్షకుల హర్షధ్వానాలు మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ కల్చర్ డైరెక్టర్ డాక్టర్ మమ్మిడి హరికృష్ణ నృత్యకారులను కొనియాడారు.

## పదవి విరమణ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో సహజమైనదే–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పదవి విరమణ అనేది ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో సహజమైనదేనని,విధి నిర్వహణలో అంకితభావంతో వారు అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరకాలం గుర్తుండిపోతాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సమాచార శాఖలో గత 33 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి పదవి విరమణ పొందిన చెంగల రవీందర్‌కు శనివారం పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగి సర్వీస్‌లో బదిలీలు,పదోన్నతులతోపాటు పదవి విరమణలు సహజనమని,ఉద్యోగ సమయంలో వారు చేసిన సేవలు కలకాలం నిలిచిపోతాయని ఆయన చెప్పారు. గత 33 సంవత్సరాలుగా అంకిత భావంగా పనిచేసిన రవీందర్ సేవలు ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రవీందర్‌కు పూలమాలవేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సహాయ సంచాలకులు అబ్దుల్ కలీం,డి.ఈ.ఐ.ఈ.సి.హెచ్.అనంతం,ఏ.ఈ.ఐ.ఈ. వెంకటయ్య, ఏ.పి.ఆర్.ఓ.హబీబ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కార్వాన్ మొఘల్ కా నాలా సమీపంలో జాబ్‌మేళా కార్యక్రమం....

## భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువత...



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం కార్వాన్ రింగ్‌రోడ్డు మొఘల్ కా నాలా సమీపంలోగల మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు సుమారు ఆరువేలవరకు నిరుద్యోగ యువతి పాల్గొన్నారు. ఇందులో పలు మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొని,నిరుద్యోగుల విద్యార్హతలనుబట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈసందర్భంగా 135 మంది అభ్యర్థులకు నేరుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేయగా,మరో 1500 మంది అభ్యర్థులకు మొదటి రౌండ్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. రెండో రౌండ్ ఇంటర్వ్యూలనుకూడ నిర్వహించి, అభ్యర్థులను ఏంపిక చేసుకుంటామని కంపెనీల ప్రతినిధులు తెలిపారు. ఈ మేళాలో పలు కంపెనీల ప్రతినిధులు, పలువురు కార్పొరేటర్లు,పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పా చెరువులో అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్న హైడ్రా'



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ బ్యూరో ప్రతినిధి): గగన్ పహాడ్ గ్రామంలోని అప్పా చెరువు ఎఫ్.టి.ఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన పదమూడు షెడ్లను హైడ్రా విభాగం శనివారం కూల్చారు. శంషాబాద్ పరిధిలో లో 35 ఎకరాల విస్తీర్ణంలో వున్న గగన్ పహాడ్ చెరువులో అక్రమం నిర్మాణాలు జరుగుతున్నట్లుగా హైడ్రాకు పలు ఫిర్యాదులు రావడంతో దీనిపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏ. వి. రంగనాథ్ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపిన హైడ్రా అధికారులు, అప్పా చెరువులో మూడు ఎకరాల పరిధిలో అక్రమంగా పదమూడు షెడ్లను నిర్మించినట్లుగా నివేదిక ఇవ్వడంతో, హైడ్రా కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక పోలీసులు, రెవెన్యూ, నీటి పారుదల, మున్సిపల్ విభాగాల ఆధ్వర్యంలో అప్పా చెరువులో అక్రమంగా నిర్మించిన పదమూడు షెడ్ల నిర్మాణాలను అధికారులు తొలగిస్తున్నారు. ఈ తొలగింపులతో లతో ఆక్రమణకు గురైన మూడు ఎకరాల చెరువును భూమిని హైడ్రా అధికారులు తిరిగి స్వాధీనం చేసుకొనున్నారు.

## పి.వి.నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃపి.వి.నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిజివో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ,టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ,అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వేంకటేశ్వర్లు,ముత్యాల సత్యనారాయణగౌడ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం. లక్ష్మణ్,,తెలంగాణ రాష్ట్ర నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్‌లను అసోసియేషన్‌వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు వెటర్నరి యూనివర్సిటీ ఉద్యోగులకు శిరస్సువంచి ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలన్ని రాష్ట్ర ముఖ్యమంత్రిగారి దగ్గర పరిష్కరింపబడుతాయన్నారు.

## నగరంలో ప్రారంభమైన 'సఖి" ది హౌస్ ఆఫ్ కంచి వీవ్స్ నూతన స్టోర్

### - సంస్కృతి సంప్రదాయాలకు అద్భుతమైన వేదికలా ఆదరణ...



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరం నడిబొడ్డున ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త స్టోర్..., 'సఖి" ది హౌస్ ఆఫ్ కంచి వీవ్స్ ప్రారంభమైంది. ఏ .ఎస్. రావు నగర్‌లోని అధునాతన ఫ్యాషన్ ఔత్సాహికులకు సాంప్రదాయ వస్త్రాల వైభవాన్ని చేరువ చేస్తుంది. ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖ అతిథులు శ్రీ శ్రీ శ్రీ వాసుదేవానంద గిరి స్వామి, రామారావు, బి వెంకట భార్గవ మూర్తి, నడుపల్లి నాగశ్రీ, మేఘన రామి, ఐడ్రీమ్ అంజలి, దీపికా రంగారావుతో పాటు యాంకర్ లాస్య మంజునాథ్ హాజరయ్యారు.

సఖి....ది హౌస్ ఆఫ్ కంచి వీవ్స్ భారతీయ వస్త్రాలు, ఫ్యాషన్ యొక్క మహోన్నత వారసత్వాన్ని ప్రదర్శించడానికి నూతన ప్రమాణాలను ఏర్పాటు చేసింది. ఈ స్టోర్ సంప్రదాయం విశిష్టతతో పాటు సమకాలీన సౌందర్యంతో ఆకర్షణీయమైన సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యంగా ప్రతి ఫ్యాషన్ ఔత్సాహికుల కోరికలను తీర్చడానికి చీరలు, సౌందర్య ఉపకరణాల అద్భుత సేకరణను అందిస్తుంది. చీరల శ్రేణిలో ప్రత్యేకమైన బ్రైడల్ కలెక్షన్, ఫ్యాన్సీ, డిజైనర్ చీరల సేకరణతో పాటుగా మంగళగిరి చీరలు, మాస్టర్ డిజైన్‌లతో కూడిన కంచి పట్టు చీరలు, ఆర్గాన్జా చీరలు, బనారసీ చీరలు, పైథాని, గడ్‌వాల్ చీరలు, కాటన్ లు మొదలైనవి ఉన్నాయి.

లాంచ్‌కు హాజరైన అతిథులు సఖి, ది హౌస్ ఆఫ్ కంచి వీవ్స్ ప్రోత్సాహాన్ని, మద్దతును తెలిపారు. %ూ.ూ% రావు నగర్ స్టోర్ హైదరాబాద్‌లో 3వ బ్రాంచ్. ఈ కొత్త స్టోర్ భారతీయ వస్త్రాలు, హస్తకళా నైపుణ్యం యొక్క కాలాతీత సౌందర్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. నేటి ఫ్యాషన్ ప్రేమికుల వైవిధ్యమైన అభిరుచులకు అనుగుణంగా ఇక్కడి సేకరణ సంప్రదాయం–ఆధునికత కలయికగా ఉంది.

ఈ ప్రారంభోత్సవం సందర్భంగా సఖి, ది హౌస్ ఆఫ్ కంచి వీవ్స్ వ్యవస్థాపకులు రావులపల్లి దుర్గా చంద్రశేఖర్, రావులపల్లి సాయికృష్ణ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. "మా కొత్త స్టోర్‌ను ప్రారంభించినందుకు మా అతిథులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో పదవి విరమణ కార్యక్రమం వేడుకలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో శనివారం అధికార,ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మొత్తం 29 మంది అధికారులు,సిబ్బంది పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జాయింట్ సి.పి. గజారావు భూపాల్ మాట్లాడుతూ అందరికి పదవి విరమణ శుభకాంక్షలను తెలియజేశారు. రిటైర్‌మెంట్ అనంతరం పోలీసు శాఖద్వారా రావల్సిన అన్ని రకాల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను సకాలంలో అందేవిధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్,ఏ.డి.ఓ. శ్రీదేవి,ఇతర అధికారులు,పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఎం. శంకర్‌రెడ్డి,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌పై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

షాద్‌నగర్, మేజర్ న్యూసె (ఆగస్టు 31): ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులపై అధికారులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పీఎంజీఎస్‌వై ద్వారా 250మందికిపైగా జనాభా ఉన్న అన్ని నివాసాలను, తండాలను బీటీరోడ్డుతో అనుసంధానం చేయడంకోసం ప్రతిపాధనలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఆయా మండలాలకు చెందిన ముఖ్యనాయకులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక నేతలు అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రతిపాధనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు, ఫరూఖ్‌నగర్ పంచాయతీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీయర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీయర్లు, పాల్గొన్నారు.